

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 11, జూలై 2024 | 16 పేజీలు


## విద్యా బోధనలో వినూత్న పద్ధతులు పాటించాలి

**జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

*జనగామ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు విద్యా బోధనలో వినూత్న పద్ధతులను పాటిస్తే పిల్లలు ఆస్తికితో వింటారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. బుధవారం లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామంలోని అంగన్‌వాడీ పాఠశాల, ప్రైమరీ పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలను కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి



16 పేజీలో

# ఆశ్రమ పాఠశాలలా... పశువుల ఆశ్రమాలా..?

8పేజీలో



- ఆశ్రమ పాఠశాలలో పశువిన్యాసంపై ఉపాధ్యాయులకు పట్టింపు లేదా...?
- వసతి గృహం మెయిన్ గేటు దగ్గర అపరిశుభ్రతపై నిర్లక్ష్యం ఎందుకు..?

*ములుగు జిల్లా, జులై 10, ప్రభాత వార్త*

ఆశ్రమ పాఠశాలలో మెరుగైన వసతుల కల్పన దిశగా ఐటీడీప దృష్టి సారించలేకపోతోందనే వాదన గిరిజనులల్లో బలంగా వినిపిస్తోంది. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని కాగితాలపై కనిపిస్తున్న కాకి లెక్కలకు, గిరిజన విద్య అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని పలు సమావేశాలలో ఐటీడీప అధికారులు వినిపించే ప్రసంగాలకు క్షేత్రస్థాయిలో కొన్ని ఆశ్రమ పాఠశాలలో కనిపిస్తున్న పరిస్థితులకు పొంతనే లేదు. విద్యాలయాలు... ఆధునిక దేవాలయాలు... అని మేధావులు, వక్తలు కొనియాడతారు. కాని క్షుణ్ణంగా పరిశీలిస్తే ఐటీడీప పరిధిలోని పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నిర్లక్ష్యం తాండవిస్తోంది. ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో నిర్లక్ష్యం రాజ్యమేలుతుంది. ఆరోగ్య పరంగా విద్యార్థులకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం కల్పించడంతో అధికార యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. గిరిజన ఆశ్రమ పాఠశాలలో అధ్వాన పరిస్థితులు నెలకొంటున్నాయనే బలమైన వాదనకు మంగపేట మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉన్న ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాల నిదర్శనంగా నిలుస్తుంది ఈ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో తెలియజేసే సంఘటన ఇది.

**ఆశ్రమ పాఠశాలలో పశువిన్యాం..**

బుధవారం బ్రాహ్మణపల్లి ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాల ఆవరణలో గేద దూడ మేడకు తాడు కట్టి ఆతాడును సమీపంలో ఉన్న ఒక కర్రకు కట్టి వదిలేశారు. అది ఆ ప్రాంగణంలో మేత మేస్తూ పాఠశాల ప్రాంగణంలో ఉన్న బురద గుంటలో బొర్లుతుంది. ఆ ప్రాంతమంతా గడ్డి పెరిగి దోమలతో నిండి ఉంది. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై విద్యార్థుల రక్షణ కల్పించాల్సిన పాఠశాల ఉపాధ్యాయులు ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పాఠశాలకు వచ్చే దారిలో అంతా బురదమయంగా ఉంది. బురద నీటిపై దోమలు వృద్ధి చెంది అవకాశం ఎక్కువగా ఉంది. కనీసం ఆప్రాంతంలో ఉన్న మురుగు నీటిపై




**సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశంతో జిల్లాల్లో షురువైన సదస్సులు**

**ఖమ్మం నుండి శ్రీకారం చుట్టిన మంత్రులు బట్టి, పొంగులేటి, తుమ్మల**


# రైతుకు భరోసానిచ్చేనా రైతు సదస్సులు...?



16 పేజీలో

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫేస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెర వేర్చడంలో కొంత సఫలం అయినప్పటికి విఫలమయ్యారన్న విమర్శలు సైతం ప్రజల్లో వెల్లువెత్తుతున్న నేపథ్యంలో రైతు సదస్సులు నిర్వహించాలని ఇటీవలనే సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా అన్న దాతలకు రైతుబంధు, పంట సహాయం, ఏకకాలంలో రుణమాఫీ ఆలస్యం అవుతుండటంతో నూటికి 70 శాతం పైగా ఉన్న రైతుల్లో కొంత వ్యతిరేకత వస్తున్నట్లు గ్రహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పంట సహాయం ఎన్నిక ఎకరాలకు ఇవ్వాలనే దానిపై రైతు సదస్సులు నిర్వహించి అభిప్రాయాలు సేకరించాలని మంత్రులతో కమిటీ వేసి జిల్లాల వారిగా సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో మొదటగా ఖమ్మం నుండి రైతు సదస్సులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఖమ్మంలో డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మరో మంత్రి తుమ్మల మొదటగా రైతు సదస్సులను ప్రారంభించారు. జిల్లాల వారిగా ఇంచార్జి మంత్రులు



# పంచాయతీ ఎన్నికలు జరిగేదెప్పుడో...?

2లో..



- పడకేసిన పల్లె ప్రగతి
- పేరుకే అధికారుల పాలన
- గతంలో చేసిన పనులకే నిధులు లేవు కొత్తపనులు ఎక్కడివి...
- కార్యాలయాల్లో సమయ పాలన పాటించని స్పెషల్ ఆఫీసర్లు
- పట్టణ కార్యాలయాల్లో సైతం 12 కొట్టినా జాడ లేని అధికారులు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

దేశాభివృద్ధికి పల్లెలో పటు కొమ్మలు గ్రామ స్వరాజ్యమే అభివృద్ధికి నాంది అని గాంధీజీ కళలు కన్న స్వరాజ్యం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 12741 గ్రామపంచాయతీలు ఉండగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఆర్భాటంగా మొదలైన పల్లె ప్రగతి పేరుకేనన్న ప్రచారం స్పష్టమవుతుంది. గత బిఆర్‌ఎస్ పది సంవత్సరాల పాలనలో గ్రామ సర్పంచ్‌లకు అభివృద్ధి చేయాలని హడావుడి చేయగా అధికారులు సైతం సర్పంచ్‌లను గ్రామ అభివృద్ధి పనులలో త్వరితగతిన పూర్తి చేయాలని టార్గెట్ పెట్టడం చేసిన అభివృద్ధి పనులకు నిధులు లేక బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు గత ప్రభుత్వంలో కోకొల్లలు కాగా డిసెంబర్ 2023లో తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన హస్తం పార్టీ రాష్ట్ర ప్రజలను ఆశల పల్లకిలో దింపింది. సర్పంచ్‌ల పదవి కాలం పూర్తయిన వెంటనే ఎన్నికలు నిర్వహించాల్సిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12741

# మహ్మద్ హుస్సేన్ అక్రమ అరెస్ట్ అమానుషం

- సాధారణ జీవితం గడుపుతున్న 73 సంవత్సరాల వృద్ధున్ని మావోయిస్టు అంటారా ?
- మహమ్మద్ హుస్సేన్ అరెస్ట్‌ను ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు ఖండించాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

8లో..

*ములుగు క్రైమ్ ప్రభాతవార్త.*

గతంలో మావోయిస్టు పార్టీ అనుబంధ సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) కోల్‌బెల్ట్ ఏరియా ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన ఆ రోజులలో అరెస్ట్ అయి దాదాపు పది సంవత్సరాల పాటు జైలు జీవితం అనుభవించి, ప్రస్తుతం పది సంవత్సరాల కాలంగా సామాన్య జీవితం



# ఏజెన్సీలో గుప్పుమంటున్న గుడుంబా

### పత్తాలేని ఎక్సైజ్‌శాఖ
### పట్టపగలే మండలకేంద్రానికి తీసుకువస్తున్నారు
### యూరియ,అమ్మోనియ వాడకం కలవరపెట్టే అంశం
### పక్కరాష్ట్రం నుండి దర్జాగా నల్లబెల్లం రాక

*వెంకటాపురం(నూగూరు),జూలై10,ప్రభాతవార్త:*

మండలంలో గుండుంబా వ్యాపార ం ముడుకాయలు ఆరుపాకెట్లు అనెచందంగా కోనసాగుతుంది. ఈఅక్రమ వ్యాపారం చేసేవారికి కాసుల పంట పండిస్తుండగా దానికి బానిసలుగా మారిన వారి అరోగ్యాలు క్షీణించడంతో పాటు కుటుంబాలు వీదిన పడుతున్నాయి. మండల పరిధిలో తయారు చేసిన గుడుంబాను కోంతమంది వ్యాపారులు మండాలకేంద్రానికి తెచ్చి విక్రయి స్తున్నారు ప్రదానంగా మండల కేంద్రంలోని నాయకులగూడెం,



చర్చిపేట, రంగరాజపురం,ఎస్సీ మద్రిగూడెంలో విక్రయాలు అధికంగా జరుపు తున్నారు ఈవ్యాపారం నిర్వహించేవారు మండలపరిధిలోని కమ్మరి గూడెం,బెస్తాగూడెం,వాడగూడెం,పాలెం,వీరభద్రవరం,ఆలుబాక తిప్పాపురం తయారీకేంద్రాలనుండి మండల కేంద్రంకు తెచ్చి అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం ఇంతక ముందు ఎన్నడు లేని విదంగా ఈవ్యాపారం కోన సాగుతుంది అంటే పరిస్దితి మనం అర్దం చేసుకోవచ్చు.

**కోరవడిన నిఘా పత్తలేని ఎక్సైజ్‌శాఖ:**

ఇంతగా విచ్చవిడిగా గుండుబా వ్యాపారం కోనసాగుతుంది అంటే ప్రదానంగా నిఘాకోరవడింది అని చెప్పవచ్చు వెంకటాపురంలో ఉండాల్సి న ఎక్సై జ్‌శాఖ జిల్లా ఏర్పాటులో భాగంగా ఇక్కడి నుండి తరలి వెళ్ళడం ఇప్పుడు ఎటూర్‌నాగరం పరిధిలోకి ఈమండలం రావడం వారు అడ పదడపా రావడం తప్పా పూర్తిగా ఎక్సై జ్‌శాఖ నిఘా ఇక్కడ లేకపోవడం ఈఅక్రమ వ్యాపారం చేసేవారికి వరంలా మారింది అని చెప్ప వచ్చు. ఈవ్యాపారం ఇంతా యేదాచ్చగా కోనసాగడానికి ఆశాఖకు అందే మాముళ్ళ మత్తే కారంణం అనే విమర్శలు బహటంగానే వినిపిస్తున్నాయి. అడపాదడపా దాడులు చేసి చేతులు దులుపుకోకుండా పూర్తిస్దాయిలో నిఘా కోనసాగిస్తే తప్పా ఈఅక్రమ వ్యాపారానికి కళ్ళెం పడదు ప్రజల అరోగ్యంపై తీవ్ర ప్రబావం చూపే ఇలాంటి అక్రమవ్యాపారంపై ఉదాశీనత చూపితే దుష్ప





లితాలు ఉంటాయి.

**యూరియా అమ్మోనియ వాడకం కలవరపెట్టె అంశం:**

గుండుబా తయారీదారులు అవ్యాపారాన్ని కోంతపుంతలు తోక్కిస్తున్నారు దానిని తయారు చేసే క్రమంలో మత్తు అధికంగా రావడంతో పాటు మరింత బానిసలు కావడం కోసం దాని తయారిలో పటిక లేదా పిప్పర్‌మెంట్ బిళ్ళలు నల్లబెల్లంతో పాటు యూరియ,అమ్మోనియని వాడటం కలవరపెట్టె అంశం దీని ప్రభావం వలన నాడీవ్యవస్ద దెబ్బ తినడంతోపాటు తందరగా అనారోగ్యంపాలు అయ్యే ప్రమాదం ఉంది.

**పట్టపగలే మండలకేంద్రానికి తీసుకు వస్తున్నారు:**

గుడుంబా వ్యాపారం నిర్వహకులకు గతంలో అధికారులు అంటే భయం ఉండేది అది ఇప్పుడు పూర్తి లేనట్లే కనిపిస్తుంది మరి అది వారు ఇచ్చే మాముళ్ళ ధైర్యమో లేక లేక్కలేని తనంమో ఇంతక ముందు ఈ అక్రమవ్యాపారం నిర్వహించే వారు రాత్రుల సమయంలో కోంచెం మోతాదులో తెచ్చుకోని గుట్టుచప్పుడు కాకుండా వ్యాపారం నిర్వహించే వారు కాని ఈమద్యకాలంలో పట్టపగలే వారి ద్విచక్ర వాహనాల మిద మండల కేంద్రానికి తెచ్చి అమ్మకాలు బాహటంగా నిర్వహిస్తున్నారు అంటే ఇక్కడ పరిస్దితి ఏస్దాయిలో ఉందో మనం అర్ధం చేసుకోవచ్చు.

**చత్తీస్‌గడ్ నుండి నల్లబెల్లం రాక:**

ఇక్కడ బెల్లం అమ్మకాలపై నిఘా ఉండడంతో గుడుంబా తమరీదారులు ఇక్కడి వ్యాపారులతో ప్రక్కరాష్ట్రం అయిన చత్తీస్‌గడ్ నుండి వచ్చే వాహనదారులతో అక్కడి నుండి నల్లబెల్లం ఇక్కడికి తెప్పించుకోని తయారి వాడకంలో వాడుతున్నారు చత్తీస్‌ఘడ్ నుండి వచ్చే వాహనాల్లో ఈబెల్లం అధికంగా వస్తున్నట్లు వీశ్వసనీయమైన సమాచారం.

**ఎక్సైజ్‌శాఖ కాకపోయి పోలీస్‌శాఖ దృష్టిసారించాలి:**

మండలంలో విచ్చలవిడిగా సాగుతున్న గుడుంబా తయరీ,అమ్మకాలపై ఎక్సై జ్‌శాఖ కాకపోయిన స్దానిక పోలీస్‌శాఖ దానిపై దృష్ఠిసారించి పల్లెల నుండి గుండుంబాను తరిమివేయాలని మండలప్రజల కోరుకుంటున్నారు ఈగు రుతర భద్యత పోలీస్‌శాఖ తీసుకుంటే తప్పా ఇంత విచ్చలవిడిగా వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారులకు కళ్ళెం పడదు అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# పంచాయతీ ఎన్నికలు జరిగేదెప్పుడో...?

**మొదటి పేజి తరువాయి**

గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. స్పెషల్ ఆఫీసర్లుగా గ్రామాల అభివృద్ధే ద్యేయంగా పనులు చేయాలనుకున్న అధికారులకు నిధుల కొరత వెంటాడుతూనే ఉంది. సగం మందికి పైగా గ్రామ పరిపాలన అధికారులు సమయపాలన పాటించకుండా గ్రామాల అభివృద్ధిని పట్టించుకోకుండా తాము ఉన్నామంటే ఉన్నామనే రీతిలో గ్రామపంచాయతీకి రావడం హాజరు వేసుకోవడం, మళ్లీ తిరిగి వెళ్లడం పరిపాటి అయింది. ఇటీవలనే పంచాయతీ ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని గతంలో చేసిన అభివృద్ధి పనులతో పాటు పల్లె ప్రగతి కోసం నిధులు వస్తాయని ఆశించిన పల్లె ప్రజానికానికి గ్రామపంచాయతీ ఎన్నికలు ఆలస్యం అవుతుండటంతో గ్రామాల్లో పల్లె ప్రగతి కానరావడం లేదు. గ్రామాలలో పారిశుధ్య పనులను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని పల్లె ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా గ్రామాలలో మంచినీటి సమస్య వీధి దీపాలు, సైడు డ్రైనేజీలు లేక సతమతం అవుతున్న పల్లెలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా నూతన ప్రభుత్వం తమ గ్రామాలకు నిధులు కేటాయిస్తారన్న గంపెడు ఆశతో ఎదురుచూస్తున్నప్పటికి ఇప్పట్లో వారి ఆశలు అడియాశలే అవుతున్నాయనే చర్చ గ్రామాల రచ్చబండల వద్ద జోరందుకుంది. గ్రామాలలో గ్రామాభివృద్ధి కుంటు పడటంతో పాటు పట్టణాల్లో సైతం నిధులు లేక పారిశుద్యం లోపిస్తుంది. అసలే వర్షాకాలం చినుకు పడితే పట్టణాలు చిత్తడి అవుతున్నాయని పట్టణ వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఓ వైపు వర్షాల లేమితో అన్నదాతలు ఆగమవుతున్నారు. మరోపక్క గ్రామపంచాయతీలలో, మండల కేంద్రాలలో, ఓరుగల్లు నగరంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు చుట్టపు చూపుగా సమయ పాలన పాటించడం లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి. హన్మకొండ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సైతం సమయం 12 కావస్తున్నా ఆయా కార్యాలయాలు అధికారులు లేక వెళ వెళ పోతున్నప్పటికి ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా విద్యా, వైద్యం, ప్రజలకు అందించాల్సి న ప్రభుత్వాలు వాటిపట్ల నిర్లక్ష్యం వహించడంతో ప్రైవేటు సంస్థలు మరింత దోపిడి చేస్తున్నప్పటికి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టడం లేదనే భావన సామాన్య ప్రజల్లో బలంగా వినపడుతుంది. ముఖ్యంగా ఓరుగల్లు పట్టణంలో తేలికపాటి జల్లులు పడినప్పటికి నాలాలు ఉప్పొంగి రోడ్లపైకి రావడం పట్టణ ప్రాంతాల్లో గతంలో వేసిన రోడ్లు తెగిపోవడం వాహనాలతో పాటు నగర వాసులు నరకయాతన పడుతున్నారు. ఇటీవలనే సీఎం రేవంత్‌రెడ్డి ఓరుగల్లు పర్యటనకు వచ్చిన సందర్భంగా హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో ఓరుగల్లు సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించినప్పటికి అన్ని శాఖలలో నిధుల లేమితో ఎలా సాధ్యమో అనే చర్చ ఉన్నతాధికారుల్లో సైతం తలెత్తుతున్నాయి. గ్రామ పట్టణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంది. కాగా గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా తయారైందని గ్రామ ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా త్వరలో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించి నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు నీటి సరఫరా బంద్

### కొనసాగుతున్న మరమ్మతు పనులు

*పోచమ్మ మైదాన్, జులై 10, ప్రభాతవార్త*

హన్మకొండ పరిధి ఎన్‌జిఓఎస్ కాలనీ వద్ద మిషన్ భగీరథకు చెందిన వాల్వ్ దెబ్బ తిన్న క్రమంలో మరమ్మతు పనులు కొనసాగుతున్నందున్న గురువారం ఒక రోజు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని, నగర ప్రజలు సహకరించాలని బల్దియా ఇఇ రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హన్మకొండ పరిధిలోని బాలసముద్రం శ్రీనివాస కాలనీ అద్వకేట్స్ కాలనీ ప్రాంతాల్లో గురువారం నీటి సరఫరా జరగదని ప్రజలు గమనించాలని ఈఈ కోరారు.

## డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల పరీక్షలకు అభ్యర్థులు హాజరు కావాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

*ములుగు జిల్లా, జులై 10, ప్రభాతవార్త*



ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 11, 13, 14, 15వ తేదీలలో టైపింగ్ పరీక్షలు నిర్వస్తున్నట్లు బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టుల భర్తీకి మే 15న నోటిఫికేషన్ నెం. 02/2024, తేదీ 15.05.2024 ద్వారా తేదీ 17.05.2024 నుండి 22.05.2024 వరకు ధరఖాస్తులు స్వీకరించడమైనదని, తేదీ. 11.06.2024న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ లిస్టను వెబ్‌సైట్ హెచ్‌టి టిపియస్ : ములుగు.తెలంగాణ.గౌట్.ఇన్‌లో పొందుపరిచి అభ్యర్ధనలు స్వీకరించ డమైనదని తెలిపారు. 10 డేటీ ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు 626 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అందులో అర్హులైన 502 మందికి టైపింగ్ పరీక్షను గోవిందరావుపేట మండలం పస్రా జడ్పీహె చ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు అప్లికేషన్ అక్నాలెడ్జ్మట్ కార్డ్, ఫోటో కలిగిన గుర్తింపు కార్డుతో పరీక్షకు హాజరుకాగలరని పేర్కొన్నారు. సందేహాలు నివృత్తికి హెల్ప్ డెస్క్ ఫోన్ నెం. 7013952246కి ఆఫీస్ సమయంలో (ఉదయం 10.30 నుండి సాయంత్రం 05.00 వరకు) సంప్రదించాలని తెలిపారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీ అయిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలుముల శంకర్ నారాయణ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎంపిపి పడిగెల మానస రాజు, సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణా రెడ్డి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ కందుకూరి రామా గౌడ్, రాంపల్లి ఆనందం హాజరై పదోన్నతితో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు గుర్రం అంజయ్య, విజయశ్రీ, గగులోతు రవిలను, సాధారణ బదిలీలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రమాదేవి రాజు, పదశ్రీలకు శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేకే బర్త్ డే సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి బర్త్ డే సందర్భంగా మండలం మండేపల్లిలో గల ప్రభుత్వ వయో వృద్ధుల ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు మండల కాంగ్రెస్ నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్; నాయకులు లింగాల భూపతి, నేరెళ్ల నరసింగం, బైరినేని రాము, మచ్చ శ్రీనివాస్, జూపల్లి రాజేశ్వర్ రావు, పెద్దూరు తిరుపతి, మునిగల రాజు, ఆసరి బాలరాజు యాదవ్, చుక్క శేఖర్, మోర లక్ష్మిరాజం, గుగ్గిళ్ల శ్రీకాంత్, వాసు, సత్తు శ్రీనివాస్ రెడ్డి, మందాటి తిరుపతి యాదవ్, బైరి రమేష్, ఎగుర్ల ప్రశాంత్, భరత్, చోటు, మిరాల శ్రీనివాస్ యాదవ్, చెన్నమనేని ప్రశాంత్, పరశురాములు, బాలసాని శ్రీనివాస్, బాలు, కటకం రాజశేఖర్, లింగం రాణి, హారిక రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## వాగు దాటి..ఊళ్లోకి వెళ్లి

### ఆదివాసీగూడెంలో వైద్య శిబిరం

*గూడూరు, జూలై 10, ప్రభాతవార్త*



అది గూడూరు మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న ఆదివాసి కుగ్రామం. ఈ వర్షాకాలంలో ఆ గ్రామానికి ఎవరు వెళ్లాలన్నా కిలోమీటర్ల కొద్ది బురద బాటలో కాలి నడకన వెళ్లాల్సిందే. మధ్యలో ప్రవహించే వాగులు దాటి గమ్యం చేరాల్సిందే. సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమం నేపథ్యంలో ఆ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించడానికి వైద్యాధికారులు, సిబ్బంది కూడా కాలి నడకన, వాగులు దాటి ఆ గ్రామానికి చేరుకొని వైద్య సేవలందించారు. మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో మట్టెవాడ శివారు దొరవారితిమ్మాపురం గ్రామాన్ని వైద్యాధికారిణి డాక్టర్ యమున ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది బుధవారం సందర్శించారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తి ద్వారా సంభవించే డెంగీ,



మలేరియా వంటి వ్యాధులతో పాటు ఇతర అంటు వ్యాధుల వ్యాప్తిని నిరోధించే దిశగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా దొరవారితిమ్మాపురం గ్రామంలో కూడా వైద్య శిబిరం నిర్వహించి 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వర తీవ్రతతో బాధపడుతున్న ఇద్దరి నుండి రక్త నమూనాలు సేకరించి అందరికీ మందులు పంపిణీ చేసారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి పారిశుద్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇంటి చుట్టు మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని గ్రామస్తులకు సూచించారు. శిబిర నిర్వహణ కొరకు కార్లాయి గ్రామం వరకు వాహనంలో తరలి వెళ్లిన వైద్యులు, సిబ్బంది ఆ తర్వాత 8 కిలోమీటర్లు కాలినడకన గ్రామానికి చేరుకున్నారు. ఈ శిబిర నిర్వహణలో వైద్యాధికారులు దేవేందర్, నరేష్, హెచ్ఇఒ లోక్యానాయక్, సూపర్‌వైజర్లు అరుణమ్మ, హేమలత, ఎస్ఎస్ రజిత, హెచ్ఎలు సర్దార్‌బాబు, లాలు, ఎఎన్ఎంలు కవిత, ఆశ వర్కర్ సీతమ్మ పాల్గొన్నారు.

## పదవీకాలంలో అందించిన సేవలు అభినందనీయం

*గూడూరు, జూలై 10, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ మండల ప్రాదేశిక నియోజకవర్గాల పరిధిలో బిఆర్ఎస్ ఎంపిటిసి సభ్యులు తమ పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలు అభినందనీయమని బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్‌లు అన్నారు. ఈనెల 3తో మండల పరిషత్ పాలకవర్గాల పదవీ కాలం ముగిసిన క్రమంలో ఆ పార్టీ తాజా మాజీ ఎంపిటిసి సభ్యులను పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో తాజా మాజీ వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, ఎంపిటిసి సభ్యులు నూకల రాధిక, ఈసం ప్రసన్న, రేగ ప్రవళిక, గుర్రం కవిత, వాంకుడోతు సరిత, నూనావత్ శాంతి, ఎండి రహీంలను శాలువాలతో



సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది తమ సేవలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చీదురు వెంకన్న, కాల్నాని వేణుమాధవరెడ్డి, వాంకుడోతు కటార్‌సింగ్, సంపంగి రాంచందర్, రాములు, ఎదునూరి వెంకన్న, దోమ సారయ్య, నూకల అశోక్, మండల కుమార్, ఎలమందల రవీందర్, బోడ ఎల్లయ్య, సురేష్, రాజారాం, యాదగిరి, వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బంధు సొసైటీ కార్యాలయం ప్రారంభం

*గూడూరు, జూలై 10, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో అక్కడి రైతు బంధు సహకార సొసైటీ నూతన కార్యాలయ భవనాన్ని ఆ సొసైటీ అధ్యక్షుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యాలయ భవన నిర్మాణం కొరకు భరత్‌కుమార్‌రెడ్డి తన తండ్రి పుల్లారెడ్డి జ్ఞాపకార్థం నిర్మాణ స్థలాన్ని విరాళంగా ఇవ్వగా రూ.10లక్షల ఎమ్మెల్సీ నిధులతో భవనాన్ని నిర్మించారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో సొసైటీ పంచమ వార్షికోత్సవ సభను నిర్వహించారు. పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేసారు. సొసైటీ ఏర్పాటు సమయంలో వంద మంది సభ్యులతో ప్రారంభం కాగా ఇప్పుడు ఆ సంఖ్య 266కు చేరిందని, సొసైటీ పరిధిలోని రైతుల వ్యవసాయాభివృద్ధికి నాబార్డు నిధులను సాధించడమే లక్ష్యంగా పని చేయాలని, ఈ సొసైటీని మండలస్థాయికి విస్తరించే ప్రయత్నం చేస్తామని భరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. సొసైటీ ద్వారా సభ్యులైన రైతులందరికీ నాణ్యమైన ఎరువులు, పురుగుమందులను తక్కువ ధరల్లో అందించేందుకు కృషి చేస్తామన్నారు. సొసైటీ అభివృద్ధి కొరకు భవిష్యత్తులో చేపట్టబోయే



కార్యక్రమాలన్నింటికీ సభ్యులందరి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ పొగాకు వెంకటేశ్వర్లు, డిసిసిబి మేనేజర్ చైతన్య, పంచాయతి ప్రత్యేకాధికారి రవికుమార్, కార్యదర్శి కోటేశ్వర్, సొసైటీ ఇతర ప్రతినిధులు ఆగారెడ్డి, ఆర్ మన్మోహన్‌రెడ్డి, కంకటి ఉప్పలయ్య పాల్గొన్నారు.

## ఐటీడీఏ ముట్టడికి అధికసంఖ్యలో తరలి రావాలి

*కొత్తగూడ/గంగారం, జూలై 10 ప్రభాతవార్త*

5వ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీ ప్రాంతం లో 100 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి కొత్తగూడ, గంగారం మండలాల అధ్యక్షులు పూనెం సందీప్, సువర్ణపాక వెంకటరత్నంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయా మండలాల్లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నియమించి,జనరల్ డీఎస్సీ నీ రద్దు చేయాలని అన్నారు. జీవో 3ని ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. ఆదివాసీలు సాగుచేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు. ఐటీడీఏ నీ పునరుద్దించాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఐటీడీఏ లో ఉన్న 29 శాఖలను పునరుద్ధరణ చేసి ఐటీడీఏకి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. ఈ డిమాండ్లతో ఈనెల 15న నిర్వహిస్తున్న ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి కొత్తగూడ, గంగారం మండలాల నుండి ఆదివాసీ విద్యార్థులు యువతి యువకులు నిరుద్యోగులు ఉద్యోగులు ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఆధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య, తుర్స కృష్ణ ,భూపాల్ సతీష్ పాల్గొన్నారు.







## మృతుల కుటుంబాలకు పరామర్శ

*కేసముద్రం రూరల్, జూలై 10, ప్రభాతవార్త*



మండలంలోని కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన జిలకర సునిత-సురేష్‌ల కూతురు అనురాధ ఇటీవల ఇంటర్ ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోగా బుధవారం సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలువేరు సమ్మయ్యగౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి 50కేజీల బియ్యంతో పాటు రూ.3వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాసాడి బాలాజిరెడ్డి, మూల భూలోక రెడ్డి, నాగేల్లి జ్యోతిశ్రీనివాస్, సట్ల శ్రీను, నర్సయ్య, అశోక్, వీరేందర్, కళాదర్, చంద్రయ్య, సారయ్య, రామ నర్సయ్య, కొమరయ్య, నాగరాజు, మధు, దూడయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన ఊడుగు ఉప్పలయ్య అనారోగ్యంతో బుధవారం మరణించగా చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉప్పలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన జనగాం రామాచారి మరణించగా ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట సామల నర్సయ్య, వీరేందర్, కళాధర్, కొమురయ్య, రాచర్ల రాములు, గొర్రె వెంకన్న, యాకన్న, సురేందర్, రాజేందర్, శ్రావణ్, రాములు, వంశీ, వేణు, ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

*కేసముద్రం, జూలై 10, ప్రభాతవార్త*

కార్మికుల డిమాండ్ స్డే సందర్భంగా సిఐటియు మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రంలో వివిధ శాఖలకు చెందిన కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసారు. పంచాయతి కార్మికులు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, ఐకెపి విఓఎలు, ఇతర స్కీంలలో పని చేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలని, జిఓ నం.5ను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె సలీమా, రజిని, నిర్మల, జ్యోతి, సుగుణ, దేవేంద్ర, రజిత, కనకలక్ష్మి, మంగీలాల్, కొమురయ్య, శ్రావణ్, సుశీల, స్వరూప, బాషామియా తదితరులు పాల్గొన్నారు.

## అభంశుభం తెలియని చిన్నారిని ఢీకొట్టిన కారు

### -తీవ్ర గాయాలైన చిన్నారిని ఆసుపత్రికి తరలింపు

*మహబూబాబాద్,జూలై10,ప్రభాతవార్త*

కారు ఢీకొనడంతో చిన్నారికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామంలోని సందు సురేష్ కుమార్తె సందు చారిలిత ఉదయం పాఠశాలకు వెళ్తున్న సందర్భంలో నర్సంపేట నుండి మహబూబాబాద్ మార్గంలో 365వ జాతీయ రహదారిపై అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టడంతో చిన్నారి తీవ్రగాయాల పాలైంది. గమనించిన తల్లిదండ్రులు చిన్నారిని మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజిఎంకు తరలించినట్లు సమాచారం.

# మాజీ ఎంపీపీని సన్మానించిన మైనార్టీ కాంగ్రెస్ జిల్లా నాయకులు

**-మైనార్టీ కాలనీ మంజూరుకు కృషి చేద్దామన్న మాజీ ఎంపీపీ**

**-మైనార్టీల సంక్షేమానికి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధ**

*మహాదేవపూర్(కాటారం), జూలై 10, ప్రభాతవార్త*



గత ఐదేళ్లగా మండల ప్రలకి సేవలు అందించి, మండల అభివృద్ధికి, మైనార్టీల సంక్షేమానికి కృషి చేసిన తాజా మాజీ ఎంపీపీ బి.రాణీబాయి రావారావును జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు శాలువాలతో సత్కరించారు. జిల్లా మైనార్టీ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సలావుద్దీన్, ఉపాధ్యక్షులు ఇరిషాద్ అహ్మద్, కార్యదర్శి గయాస్ ఖాన్, నాయకులు కలిమొద్దిన్, శంశీర్ ఖాన్ తదితరులు మాజీ ఎంపీపీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాణీబాయి రామారావు మాట్లాడుతూ.. గత ఐదేండ్లలో మైనార్టీ సంక్షేమం కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. మండల పరిషత్ నిధులతో ఈద్గా చుట్టూ రూ 15 లక్షలతో కంపౌండ్ వాల్ నిర్మించామని, చిన్న మసీదు వద్ద రూ. 5 లక్షలతో కమ్యూనిటి హాల్ నిర్మాణం, గ్రామంలోని మూడు మసీదుల వద్ద, ఖబ్రస్థాన్‌లో రూ. 6.50 లక్షలతో హమాస్ లైట్లు ఏర్పాటు చేశామని అన్నారు. ఈద్గా వద్ద బోరు బావిని మంజూరు చేశామని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేస్తారనీ, మనమందరం కలిసికట్టుగా మంత్రిని కలిసి ప్రత్యేక కోటా ద్వారా 100 ఇందిరమ్మ ఇండ్లతో మైనార్టీ కాలనీ ఏర్పాటుకు కృషి చేద్దామని అన్నారు. ఉర్దూ మీడియం హైస్కూల్ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు, టీచర్ పోస్టుల మంజూరుకు కృషి చేద్దామని మాజీ ఎంపీపీ బి. రాణీబాయి రామారావు అన్నారు. మైనార్టీ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇరిషాద్ అహ్మద్ మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు మైనార్టీ సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని, మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. తనను ఘనంగా సన్మానించిన మైనార్టీ కాంగ్రెస్ కమిటీ నాయకులకు మాజీ ఎంపీపీ బి. రాణీబాయి రామారావు కృతజ్ఞతలు తెలపారు.




## కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

# కుల వివక్షకు ఎస్ఐ బలి

**-ఎస్సై మరణానికి కారకులైన వారిని కటినంగా శిక్షించాలి**

**-బీఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు డిమాండ్**

*కాటారం, జూలై 10, ప్రభాతవార్త*



భద్రాది కొత్తగూడెం ఆశ్వారావు పేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్‌ను సిఐ, కొంతమంది కానిస్టేబుల్స్ కులాహంకారంతో దళిత వర్గానికి చెందిన ఎస్.ఐ ని ఉద్దేశ పూర్వకంగా కులవివక్ష చూపిస్తూ రక రకాలుగా ఇబ్బందులు పెడుతూ, వేదిస్తూ ఉండటం వలన మనస్తాపానికి గురైన ఎస్ఐ ఉన్నత అధికారులకు పిర్యాదు చేసుకున్నప్పటికి పలితం లేకపోవడంతో సి.ఐ జితేందర్ రెడ్డి మరియు కాసిస్టేబుల్స్‌ల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు అని బొడ్డు రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై కులవివక్ష అంతరించి పోవాలని ఆయన అన్నారు. ఈ సంఘటనకు కారకులైన వారిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి, చట్టపరమైన శిక్ష విధించాలని, బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి వారి కుటుంబానికి న్యాయం చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు డిమాండ్ చేశారు.

# ఎడ్లపల్లి షిర్డీ సాయిబాబా ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**-ఆలయ కమిటీ చైర్మన్‌గా బత్తుల తిరుపతి**

*మల్హర్‌రావు, జూలై 10, ప్రభాతవార్త*



మల్హర్‌రావు మండలం ఎడ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల షిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో బుధవారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆలయ కమిటీ ప్రెసిడెంట్‌గా గ్రామానికి చెందిన బత్తుల తిరుపతి, గౌరవాధ్యక్షులుగా జనగాం బాపు, జంగిడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జంగిడి సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా కోలేటి రాజబాబు, జనగాం శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కోశాధికారిగా ఉప్పట్ల ప్రభాకర్, ముఖ్య సలహాదారులుగా జనగాం పోచయ్య, వాల యాదగిరి రావు, మీడియా ఇంచార్జ్, ప్రచార కార్యదర్శి బాలాజీ శ్రీనివాస్ ఆలయ కార్యవర్గ సభ్యులు మంథని బుచ్చయ్య, గుర్రం సారయ్య, అక్కనవేని మాంతయ్య, మద్దెల లక్ష్మణ్, భూక్య ప్రశాంత్, రౌతు భీమయ్య, అక్కినవేని శ్రీనివాస్, తోట రమేష్, నారా లింగయ్య, ఉప్పట్ల రాజలింగు, కామ వెంకటేష్, తోట రాజయ్య, బాలాజీ దేవేందర్, పిల్లమారి వెంకటస్వామి, లావుడియా రవీందర్, ఇండ్ల శివ సారయ్య, కడారి శ్రీధర్, గుంటోజి అరుణ్, తోట సత్యనారాయణ రావు, తోట రాజేశ్వరరావు, అక్కినవేని సమ్మయ్య, తొగరి శంకర్ ఎన్నికయ్యారు.ఆలయ అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని షీర్డీ సాయిబాబా ఆయ నూతన కమిటి సభ్యులకు తెలిపారు.

# మండల వాసికి రాష్ట్రస్థాయి పదవి రావడం గర్వకారణం

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి లకావత్ సవేందర్**

*మల్హర్‌రావు, జూలై 10, ప్రభాతవార్త*



మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన అయిత ప్రకాష్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా నియమించడం గర్వంగా ఉందని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి లకావత్ సవేందర్ అన్నారు. బుధవారం కొయ్యూరు ప్రెస్ క్లబ్‌ల ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా పని చేసుకుంటూ వల్లెంకుంట గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు సేవలందించారని. అదేవిధంగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు నాయకత్వంలో పార్టీ సిద్దాంతాలకు కట్టుబడి, పార్టీ ఆదేశానుసారంగా...ప్రజాసేవలో మండల ఎంపీపీగా, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పార్టీకి కార్యకర్తలకు ప్రజలకు అనేక సేవలందించిన ప్రకాష్ రెడ్డిని రాష్ట్రసాయి పదవి వరించడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో మాజీకో ఆప్షన్ మహమ్మద్ ఖలీముద్దీన్, బిసి యాదవ సంఘం నాయకులు బోయిని రాజన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నపురెడ్డి శ్రీనివాస్, లక్ష్మణ్, రమేష్, సమ్మయ్య పాల్గొన్నారు.

# తిమ్మనకుంట మినీ స్టేడియంకు కంపౌండ్ వాల్ మంజూరు చేయాలి

**-కలెక్టర్‌కు విన్నవించిన విజయరెడ్డి, సుగుణ**

*కాటారం, జూలై 10, ప్రభాతవార్త*



తిమ్మన్నకుంట మినీ స్టేడియంకు కంపౌండ్ వాల్ మంజూరు చేయాలని కలెక్టర్ ను కలిసి మహిళా కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపిటిసి విజయరెడ్డి, మాజీ జెడ్‌పిటిసి సుగుణ వినతిపత్రం అందజేసి కోరారు. తిమ్మన్నకుంట భూమి అన్యాక్రాంతం అవుతున్న నేపథ్యంలో అట్టి భూమిని పూర్తి స్థాయిలో సర్వే చేపించి భూమి చుట్టురా కంచెను ఏర్పాటు చేసి గుర్తింపుకు తీసుకురావాలని కోరినట్లు ప్రకటించారు.

# వసతి గృహాలను తనిఖీ చేసిన జెడ్పీసీఈవో

*చిట్యాల, జూలై 10, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఎస్సీ బాల, బాలికల, బీసీ బాలుర, సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను, జూకల్ బాలికల హాస్టల్‌ను జెడ్పి సీఈవో విజయలక్ష్మి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని ఆదేశించారు. వసతి గృహాలలో గదులను, కిచెన్, టాయిలెట్స్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్స్, మంచినీటి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాలలో నిత్యం శానిటేషన్ పనులను చేపట్టాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలని కోరారు. ఆమె వెంట ఎంపీడీవో జయశ్రీ, ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి, ఎంపీఓ రామకృష్ణ, వార్డెన్లు వేణు సింగ్, వసతి గృహాల సిబ్బంది ఉన్నారు.

# కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమించాలి

**-డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భూక్య నవీన్**

*చిట్యాల, జూలై 10, ప్రభాతవార్త*



హక్కుల సాధన కోసం కార్మికులంతా ఉద్యమిం చాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భూక్య నవీన్ పిలుపు నిచ్చారు. కార్మికుల కోరికల దినోత్సవాన్ని పురస్కరించుకొని, మండల కేంద్రంలో, తాహసిల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగాఇ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ కార్మికులందరికి కనీస వేతనం రూ. 25 వేలు చెల్లించాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని వివిధ నిర్మానులతో కూడిన వినతి పత్రాన్ని తాహసిల్దార్‌కు అందించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు, ఆశా వర్కర్ల నాయకురాలు కుంచాల రాధిక, సాయి వేద, సుమలత, మానస, కళ్యాణి, రమ, భాగ్యలక్ష్మి, లక్ష్మి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం

**-ఏఎమ్మార్‌సిఎస్ఆర్ నిధుల ద్వారా ఏర్పాటు**

**-ప్రారంభించిన తాజా మాజీ ఎంపీపీ మలహార్ రావు**

*మల్హర్‌రావు, జూలై 10, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్తుల సౌకర్యార్థం స్థానికంగా బొగ్గు గనులు నిర్వహించే ఏఎమ్మార్ సంస్థ సిఎస్ఆర్ నిధుల ద్వారా బస్ సౌకర్యం కల్పించడం జరిగింది. బుధవారం పాఠశాల ప్రాంగణంలో మండల తాజా మాజీ ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్క భాస్కర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మలహార్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యం కోసం సిఎస్ఆర్ నిధుల ద్వారా బస్ సౌకర్యం కల్పించినందుకు ఏఎమ్మార్ యాజమాన్యానికి ఉపాధ్యాయ, తల్లిదండ్రుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# రహదారుల ఏర్పాటుపై కలెక్టర్లతో సీఎం సమీక్ష

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో బాధితులకు చెల్లించే పరిహారం విషయంలో మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఆయన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్‌మెచ్‌ఎఐ మెంబర్ అనిల్ చౌదరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిలతో కలిసి రీజనల్‌సింగ్ రోడ్డు మంచిర్యాల-వరంగల్ ఖమ్మం విజయవాడ-కారిడార్ భూసేకరణ పురోగతిపై ఎదురవుతున్న సమస్యలపై సంబంధిత జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హనుమకొండ కలెక్టర్ నుంచి కలెక్టర్ ప్రావీణ్య, డీఎప్‌వో



లావణ్య, వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ శాశ్వతంగా భూములు కోల్పోవాల్సి న వస్తున్నందున వారికి పరిహారం గరిష్ట స్థాయిలో భూములు కోల్పోవాల్సి వస్తున్నందున వారికి పరిహారం గరిష్ట స్థాయిలో ఉండే విధంగా చూడాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న వివిధ సమస్యలపై దృష్టి సారించి తక్షణమే వాటిని పరిష్కరం అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలాఖరులో పూర్తి వివరాలతో పాటు ప్రతిపాధనలు సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మంచిర్యాల- వరంగల్, ఖమ్మం-విజయవాడ కారిడార్ హనుమకొండ జిల్లాలో30 కిలో మీటర్లు ఉందని, 141 మందికి పాస్ అవార్డు చేశామని ధరల వ్యత్యాసం వల్ల రైతుల భూమి ఇచ్చేందుకు రావడం లేదని అన్నారు. ఆగస్టు రెండో వారానికల్లా ఆర్బిట్రేషను, స్ట్రక్చర్ పూర్తి చేస్తామని తెలిపారు.




## అనుమతి లేని ఎస్ఆర్ జూనియర్ కాలేజ్‌లపై చర్యలు తీసుకోవాలి

### స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయి కుమార్

హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 10, ప్రభాతవార్త :



హనుమకొండ జిల్లాలో అనుమతి లేకుండా నడిపిస్తున్న ఎస్ఆర్ జూనియర్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని స్వేరో స్టూడెంట్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్లూరి సాయికుమార్ డిమాండ్ చేశారు. ఎస్సార్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని బుధవారం స్వేరోస్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిఐఓ కాళీ కుర్చీకి వినతి పత్రం అందజేశారు. అనంతరం సాయికుమార్ మాట్లాడుతూ హనుమకొండ నగరంలో ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో అకాడమీ పేరు మీద పలు బ్రాంచ్లను నడుపుతూ లక్షల ఫీజులు వసూలు చేస్తు ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండా సరైన వసతులు లేకుండా హాస్టల్ నిర్వహిస్తున్నారని అలాగే రేకుల షెడ్లలో ఏసీ క్యాంపస్ గదులు పేరిట విద్యార్థుల తల్లి దండ్రులను మోసం చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న ఎస్సార్ జూనియర్ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డి.ఐ.ఓ.కి వినతి పత్రం అందజేయడం జరిగింది. అదేవిదంగా పలు కాలేజీల సమస్యలపై డిఐఓ కు చెబుతామని డిఐఓ ఆఫీసుకు పలుసార్లు వెళ్ళిన డిఐఓ ఉండడం లేదని ఉండకపోవడం మరియు గతవారం రోజుల నుండి ఫోన్లు చేసిన స్పందించకపోవడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. ఆయనపై కూడా ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అట్లరాజు, సాయి కుమార్ పాల్గొన్నారు.

## బాండ్ డబ్బులు విలీనం సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రిని కలుస్తాం

### -ఐఎన్‌టియుసి

### (కాంగ్రెస్ అనుబంధ సంఘం) ఎస్‌డబ్ల్యూయూ సెక్రటరి

ప్రభాతవార్త-బాలసముద్రం:



ఆర్టీసి కార్మికుల ప్రధాన సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ తీసుకొని సమస్యల పరిష్కారం కోసం కలువనున్నామని ఐఎన్‌టియుసి(కాంగ్రెస్ అనుబంధ సంఘం) ఎస్‌డబ్ల్యూయూ సెక్రటరి జనరల్ హనుమంతు ముదిరాజ్ స్థానిక ప్రభాతవార్తతో తెలియజేశారు. టీఎంయు నుండి ఐఎన్‌టియుసి అనుబంధ సంఘం ఎస్‌డబ్ల్యూయూలో వరంగల్ రీజియన్ నుండి చేరికల సందర్భంగా హనుమకొండలో ప్రభాతవార్తతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ఆర్టీసి కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నామని, తప్పక ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిశష్కారం అవుతాయని, సమస్యల పరిష్కారం కోసం త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలువనున్నామని ప్రభాతవార్తతో తెలియజేశారు. ప్రధాన సమస్యలైన ఆర్టీసిని ప్రభుత్వంలో విలీన అపాయింటెడ్ డేట్ గురించి, బాండ్ డబ్బులు, ఉద్యోగ భద్రత, పెంచిన పని భారాన్ని తగ్గించడం గురించి, కార్మిక సంఘాల అనుమతి, రిటైర్మెంట్ అయిన వారికి రావాల్సి న ఏరియర్స్ డబ్బులు తదితర అనేక సమస్యలపై సీఎంతో చర్చిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆర్టీసి కార్మికుల అన్ని సమస్యలు పరిష్కరిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతున్న హనుమకొండ డిపో కార్మికులు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ప్రైవేటీకరణ ఆపాలని, ఆర్టీసీలకు బడ్జెట్ లో 2 శాతం కేటాయించాలని హైయర్ పెన్షన్‌లో సుప్రీం కోర్టు మార్గదర్శకాలు అమలు చేయాలని కనీస వేతనం 26000గా ఉండాలని ఎంవి యాక్టు 2019ను సవరించి ఆర్టీసీని రక్షించాలని వంటి న్యాయమైన కోరికలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నిరసన బ్యాడ్జీలు ధరించి కార్మికులు విధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిపో ఎస్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, కార్యదర్శి మహేందర్, శ్రీనివాస్, కేదారి జితేందర్, కవిత, కల్పన, జమున, జ్యోతి రాజేష్, సతీష్, రమేష్, తిరుపతి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




## ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా జంగా బాధ్యతల స్వీకరణ

ప్రభాతవార్త- బాలసముద్రం:



రాష్ట్ర ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా జంగా రాఘవరెడ్డి బుధవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ పరిశ్రమల భవన్లో అట్టహాసంగా అభిమానుల మధ్య బాధ్యతలు స్వీకరించారు. మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ కుర్చీలో కుర్చోబెట్టి అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో పరిశ్రమ బవన్ కోలాహాలంగా మారింది. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా జిల్లాలోని రైతులందరికి న్యాయం చేశానని, అదేవిధంగా బ్యాంకు అభివృద్ధికి కూడా కృషి చేశానన్నారు. కార్పొరేషన్ పదవిని కూడా అందరిఈ ఉపయోగపడేలా చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఇచ్చినటువంటి అవకాశాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకొని ప్రజలందరికీ న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. తమ శాఖ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు.

## వరంగల్ వన్ డిపోలో బ్యాడ్జీలు ధరించి నిరసన

ప్రభాతవార్త- బాలసముద్రం:



రాష్ట్ర కమిటి పిలుపు మేరకు బుధవారం వరంగల్ వన్ డిపోలో కోరికల దినం పాటిస్తూ డిమాండ్ బ్యాడ్జీలు పెట్టుకొని విదులకు హాజరవుతున్న కార్మికులు, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కనీస పెన్షన్ 26వేలు ఇవ్వాలని, అన్ని రూట్లలో సర్వే చేసి రన్నింగ్ టైం నిర్ణయించాలని, కార్మిక సంఘాలపై ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని, ప్రభుత్వంలో విలీనం చేయాలని, బాండ్ పైసలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరి బియుచారి, ట్రెజరర్ డి.సంపత్, కార్మికులు పాల్గొన్నారు.

## వరల్డ్ పాపులేషన్ డే సందర్భంగా వ్యాసరచన, పెయింట్ పోటీలు

హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 10, ప్రభాత వార్త :

లయన్స్ క్లబ్ హనుమకొండ సుబేదారి ఆధ్వర్యంలో జులై 11న వరల్డ్ పాపులేషన్ డే సందర్భంగా హన్మకొండ బాలసముద్రంలోని గురుకుల్ ది స్కూల్‌లో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న జనాభా, జనాభా పెరుగుదల పర్యావసనాలు, పర్యావరణ సమతుల్యత కాపాడాల్సి న అవసరాలు, భూమిని పరిరక్షించడానికి చెయ్యవలసిన తక్షణ కర్తవ్యాలు తదితర అంశాలపై చిన్నారుల సృజన, ధరిత్రీ రక్షణకు వారి ఆలోచనలను 8, 9, 10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కాంపిటీషన్స్‌లో గురుకుల్ ది స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ పెయింటింగ్ ద్వారా, వ్యాసరచన ద్వారా పర్యావరణాన్ని కాపాడాల్సి న అవసరం తెలియజేశారు. గురుకుల్ ది స్కూల్ ప్రిన్సిపాల్ సారికతో పాటు పాఠశాల సిబ్బంది సహకారంతో నిర్వహించిన ఈ పోటీలను లయన్స్ క్లబ్ 320 యఫ్ జోనల్ ఛైర్మన్ డా. సిరికొండ భాస్కర్‌రావు, లయన్స్ క్లబ్ హన్మకొండ సుబేదారి ప్రెసిడెంట్ డా. వీణా శ్రీనివాస్, సెక్రెటరీ మహ్మద్ సలీముద్దీన్, ట్రెజరర్ నరేందర్, లయన్స్ క్లబ్ సభ్యులు రేణుకా దేవి, మరియు స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు సామాజిక బాధ్యత నేర్పిస్తాయని, లయన్స్ క్లబ్ తమ పాఠశాలలో పోటీలు నిర్వహించడం అభినందనీయమని గురుకుల్ ది స్కూల్ ప్రిన్సిపాల్ సారిక తెలిపారు. మన భూమిని, మన పర్యావరణాన్ని రక్షించటం ప్రతీ ఒక్కరి బాధ్యత అని, విద్యార్థి దశ నుండే ఆ బాధ్యత నేర్చుకోవటం కోసమే ఇలాంటి పోటీలు నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ హన్మకొండ సుబేదారి అధ్యక్షురాలు డా. వీణా శ్రీనివాస్ తెలిపారు.



# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం చంద్రశేఖర్

***వెంకటాపూర్, జూలై 10, ప్రభాతవార్త :***

పదోన్నతులు పొంది, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సేవలు మరువ లేనివని స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాష్టర్ చంద్రశేఖర్ అన్నారు. లక్ష్మీదేవిపేట జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బుధవారం బదిలీ ఉపాధ్యాయులకు వీడ్కోలు, కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విధ్యార్థినీ విద్యార్థుల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు, కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు శాలువాలు, పూలమాలలతో ఘనంగ సన్మానించి, బహుమతులు అంద జేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెడ్మాష్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పదోన్నతులు పొంది బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఝాన్సీ, పద్మశ్రీ, ఎంతో నిబద్ధతతో పనిచేశారని తెలిపారు, విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఉత్తమ బోధన చేయడమే గాక, వారికి క్రమశిక్షణ నేర్పించి మంచి భవిష్యత్తును అందించారని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగమన్నాక బదిలీలు సహజమని, అయితే అంకితభావంతో పనిచేసే టీచర్లు వెళ్లడం బాధాకరంగా ఉందని ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో నలుగురు ఉపాధ్యాయులు బదిలీ కాగా వారి స్థానంలో నలుగురు



కొత్త ఉపాధ్యాయులు రావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కవిత, కొత్తగా వచ్చిన ఉపాధ్యా యులు కొండ్ల క్రిష్ణమూర్తి, రామక్రిష్ణ, స్వర్ణలత, ఫిజికల్ డైరెక్టర్ దీప్తి, ఉపాధ్యాయులు బండి సురేష్, శ్రీనివాస్, సుధాకర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి, ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, ఓదెల వేణుగోపాల్, సాంబయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ జిల్లా అధ్యక్షులు జన్మధిన వేడుకలు





హాజరైన రాష్ట్ర యువజన నాయకులు సూర్య

***మంగపేట జూలై10, ప్రభాతవార్త***

యువ నాయకుడు ములుగు యూత్ కాంగ్రేస్ నియోజక వర్గ అధ్యక్షులు ఇస్సార్‌ఖాన్ జన్మదిన వేడుకలను బుధవారం మంగపేట మండలంలోని రాజుపేట గ్రామంలో నిర్వహించగా ముఖ్య అతిధిగా మంత్రి ధనరి అనసూయ సీతక్క కుమారుడు, రాష్ట్ర యువజన కాంగ్రేస్ సెక్రేటరీ ధనసరి సూర్య హాజరయ్యారు. కేక్ కట్ చేయించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

మంగపేట మండలంలోని రాజుపేటలో ఏర్పాటు చేసిన ఇస్సార్‌ఖాన్ పుట్టిన రోజు వేడుకలను కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కటింగ్ కార్యక్రమానికి ధనసరి సూర్య హాజరయ్యారు.

ఇస్సార్‌ఖాన్ పుట్టిన రోజును పురస్కరించుకుని మంగపేట మండల కేంద్రంలో ఉన్న కస్తూరీబాయి వృద్దాశ్రమంలో ఉన్న వృద్దులకు, ప్రాథమిక వైద్యశాలలో ఉన్న రోగులకు పండ్లు, స్వీట్లు పంచారు. మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో కార్యమ్రంలో జరిగింది. ఏటూర్‌నాగారం మండల యూత్ అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ అధ్యక్షులు బండారు అక్కీ, మంగపేట మండల కార్యదర్శి చెట్టుపల్లి ముకుంధం, ముస్తాఫా, యువజన కాంగ్రేస్ నాయకులు కస్పా ముకుంధ ం, ఎడ్ల నరేష్, మల్యాల నరేష్, గద్దల సాయి, మద్దెల ప్రవీణ్, బోడ సతీష్, బేత వెంకటేష్, కర్రి సిద్దూ, ఎల్‌పీ కిరణ్, మూగల చంటి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా పెట్రోల్ బంక్‌కు అనుమతులు ?

నిబంధనలు విస్మరించి పర్మిషన్

ఒక పెట్రోల్ బంక్ నుండి మరో పెట్రోల్

బంక్‌కు 300 మీ దూరం ఉంటేనే అనుమతులు

బంక్ లింగాపూర్ లో పర్మిషన్ వెంకటాపూర్ లో

లింగాపూర్‌లో బంక్ ఏర్పాటు చేస్తే సహించేది లేదు

ఖరా ఖండిగా తేల్చి చెప్పిన లింగాపూర్ గ్రామస్థులు

**ములుగు, జూలై 10, ప్రభాతవార్త :** అక్రమంగా పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ఓ ప్రభుద్దుడు తన శక్తియుక్తులను ఒడ్డుతున్నాడు. వక్ర మార్గంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టాడు. డబ్బులకు అశపడ్డ కొంత మంది అధికారులు కొత్త పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చినట్లు తెలిసింది. బంక్ ఏర్పాటు ఒకచోట అయితే పర్మిషన్ మరో చోట నుండి తీసుకొని ఎన్ఓసి కోసం వెళితే గ్రామస్థులు తిరగబడ్డారు. కొంత మంది గ్రామస్థులకు డబ్బుల ఆశ జూపడంతో పాటు మందు విందు ఇచ్చి వారి మద్ధతును కూడగట్టుకునే ప్రయత్నం చేశాడు. ఇంతలో అదీ కాస్త బెడిసి కొట్టడంతో చేయరాని ప్రయత్నాలు చేస్తున్నాడని సమాచారం. తెలిసిన వివరాలలోకి వెళితే.., ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి వెళ్లే రాహదారి నేషనల్ హైవేకు ఆనుకొని ఉన్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు కొంతమందితో కలిసి ఓ వ్యాపారి శ్రీకారం చుట్టారు. మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు అండ్ నేషనల్ హైవేస్ వారి, ఎల్ఆర్ఎస్ఓడబ్ల్యూఎన్‌హెచ్ 330322017 ఎస్‌డబ్ల్యూఆర్ నిబంధనల ప్రకారం పెట్రోల్ బంక్ అడ్డరోడ్డుకు కనీసం 300 మీటర్ల దూరం ఉండాలని అలాగైతేనే పెట్రోల్ బంక్‌కు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే జవహర్ నగర్ టోల్ గేట్ కు సమీపంలో ఇదివరకే పెట్రోల్ బంక్ ఉంది. సదరు బంక్ యజమాని మహిళలను ఉద్యోగులుగా నియమించి వారికి ఉపాధి కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో లింగాపూర్ క్రాస్ వద్ద ఓ వ్యాపారి కొంత మంది తో కలిసి పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న అడ్డరోడ్డు ప్రక్కన ఉన్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. బంక్ లింగాపురం గ్రామ పరిధిలో ఏర్పాటు చేయడం, పర్మిషన్ మాత్రం వెంకటాపూర్ గ్రామం నుండి ఎలా తీసుకుంటారని అంటున్నారు. లింగాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ సభ జరుగాల్సి ఉండగా, గ్రామ సభకు స్పెషలాఫీసర్ హాజరుకానందున సభను వాయిదా వేశారు. కొత్త పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సిద్ధమైన వ్యాపారి తన తోటి వ్యాపారులతో కలిసి గ్రామ సభ జరుగుతుందని వెళ్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ని, గ్రామ సభలో పెట్రోల్ బంక్‌కు పర్మిషన్ ఇచ్చినట్లు సంతకాలు చేసి తీర్మాణం ఇవ్వాలని కోరగా అందుకు ఆయన తిరస్కరించినట్లు తెలిసింది. లింగాపూర్ గ్రామంలో పెట్రల్ బంక్ ఏర్పాటు చేసే వారు వెంకటాపూర్ గ్రామ పంచాయతీ నుండి పర్మిషన్ ఎలా తీసుకున్నారని వారిని కార్యదర్శి నిలదీసినట్లు సమాచారం.



# ములుగు వార్త

## సోషల్ టీచరే కాదు

## మంచి సోషల్ వర్కర్ కూడా

ఉపాధ్యాయ వృత్తిలో పలువురి అభిమానం

పొందుతున్న ఉపాధ్యాయులు బిల్ల స్రవంత్

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి ఘన సత్కారం



**వెంకటాపూర్, జూలై 10, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో డిప్యూటేషన్ పై పనిచేసిన ఉపాధ్యాయుడు బిల్ల స్రవంత్ మంచి సోషల్ టీచరే కాదు మంచి సోషల్ వర్కర్ కూడా అని ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు కొనియాడారు. లక్ష్మీదేవిపేట జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనుగాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం బదిలీ వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బదిలీపై తాడ్వాయి మండలం ఇందిరానగర్ పాఠశాలకు వెళ్లిన స్రవంత్‌ను ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి ఆయన ఎంతో చేశారని, మంచి సోషల్ వర్కర్ టీచరే కాదని మంచి సామాజిక సేవకుడని కొనియాడారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్య వచ్చిన నేనున్నానని వారి సమస్యను పరిష్కరించే వాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సింహాసాగర్, కోమటిపల్లిలో వైద్యశిభిరాలు

రోగులకు వైద్యశిభిరం

***మంగపేట జూలై10, ప్రభాతవార్త***



మంగపేట మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నర్సింహాసాగర్ గ్రామంలో హెల్త్ క్యాంపును నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలు అందరికీ ఈవర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి వ్యక్తి గత పరిశుభ్రత గురించి వివరించడం జరిగింది. అదే విధంగా వేడి చేసి కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, జ్వరం వస్తే వైధ్యశాలకు వెళ్ళి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. హెల్త్ క్యాంపులో గర్భిణీ స్త్రీలకు జ్వరం వచ్చిన వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఫీవర్ 36, బీపీ 6, డయాయెటిక్ 5, పరీక్షలు నిర్వహించారు. వైధ్యులు యమున రాంబాబు. ఏఎన్ఎం సారమ్మ పాల్గొన్నారు. అదే విధంగా మంగపేట మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోమటిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో, ఆశ్రమ పాఠశాలల్లో వైధ్యురాలు వైశాలి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈవైద్యశిభిరంలో గ్రామంలో 68వ్యాధి గ్రస్తులను పరిశీలించి జ్వరంతో బాధపడుతున్న 12మందికి రక్త పరీక్షలు నిర్వహించి రాపిడ్ ఫీవర్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలో జలుబు, దగ్గు ఉన్న పిల్లలను గుర్తించి మందులు అందించారు. ఈకార్య క్రమంలో బాగంగా గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న వారందరికీ అవగాహణా కార్యక్రమాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు చేశారు. ఈవైద్యశిభిరంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఏఎన్ఎంలు స్వరూపా. జయలక్ష్మి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ హ్యాండ్ బాల్ విభాగంలో ఎంపికైన శివాజీ





## క్రీడా కారునికి ఆర్థిక సహాయం అందజేత

### పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

### సీఐ శ్రీనివాస్

**ఏటూర్‌నాగారం, జూలై 10, ప్రభాతవార్త:** కన్నాయిగూడెం మండలం, లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొమ్మరాజు శివాజీ ఇంటర్నేషనల్ హ్యాండ్ బాల్ విభాగంలో ఎంపికై ఈ నెల 14 నుండి 25వ తేదీ వరకు జార్డెన్ దేశంలో జరిగే హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొనడానికి వెళ్లేందుకు తన ఆర్థిక పరిస్థితి అడ్డు రావడంతో పలువురికి విన్నవించగా స్పందించిన దాతలు స్పందించారు. బుధవారం స్థానిక సాయిబాబా ఆలయ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి స్థానిక సీఐ అనుముల శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పిల్లలను తల్లిదండ్రులు వారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలన్నారు. పల్లెటూరులలో వెల్లివిరిసిన క్రీడా కుసుమం బొమ్మరాజు శివాజీ అని అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి మరెన్నో పథకాలు సాధించాలని సీఐ ఈ సందర్భంగా ఆకాక్షించారు. దాతలు రిటైర్డు ఉపాధ్యాయురాలు వరలక్ష్మీ రూ.10 వేలు, మహబూబాబాద్ సీఐ పెండ్యాల దేవేందర్, రూ. 5 వేలు, కన్నాయిగూడెం జెడ్పిటీసీ రూ. 5 వేలు, ములుగు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మడుగూరి నాగేశ్వరరావు రూ. 5, 500, ఏటూర్‌నాగారం సీఐ శ్రీనివాస్ రూ. 10 వేలు, ఎన్ఆర్ఐ వినయ్ రూ. 20 వేలు, మొత్తం రూ. 55,500 శివాజీకి సీఐ చేతులు మీదుగా అంద జేయడం జరిగింది. విద్యార్థులను ఉత్తమ క్రీడా కారులుగా తీర్చి దిద్దిన కోచ్ పర్వతాల కుమార స్వామిని పలువురు ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం గతంలో వివిధ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు సీఐ చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్జల్ పాషా, నూకా ప్రభాకర్, రామాలయం కమిటీ చైర్మన్ మోడెం రమేష్, చెన్న ముత్తయ్య, గంపల శివ కుమార్, అర్చకులు యల్ల ప్రగడ నాగేశ్వరరావు, రాధా కృష్ణ శర్మ, భాను ప్రకాష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# సర్వర్ అహ్మద్ సేవలు ఎనలేనివి

### పాఠశాల పురోభివృద్ధిలో ఆయన పాత్ర కీలకం

### జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ



**ఏటూర్‌నాగారం, జూలై 10, ప్రభాతవార్త:** మండలంలోని పప్కాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సర్వర్ అహ్మద్ సేవలు ఎనలేనివని పాఠశాల పురోభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారని జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం అన్నారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సబిహా అహ్మద్ రెహమాన్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగాహాజరైన జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం మాట్లాడుతూ గ్రామస్థుల సహకారంతో 100 ఎకరాల భూమిని విరాళంగా సేకరించి రెండు పాఠశాలల బిల్డింగ్‌లు ఏర్పాటు చేయించడంతో పాటు క్రీడా మైదానం, మరుగుదొడ్లు, హరితహారం ద్వారా మొక్కలు పెంచడం మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందేనీయమని కొనియాడారు. కొమరం భీం గ్రామాన్ని అనేక విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. గ్రామంలోని యువతీ, యువకులు కుట్టు మిషన్లు, ఎలక్ట్రిషన్‌లు శిక్షణలు ఇప్పించి మహిళలకు ఉపాధి కల్పించారన్నారు. ఎంతో మంది పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించి విద్యా బుద్దులు నేర్పించారని కొనియాడారు. బదిలీ అనేది ఉద్యోగస్తులకు సర్వ సాధారణమని వారి సేవలు ఎన్నటికి మరిచి పోలేమని అన్నారు. మునుముందు సమాజానికి సేవలు అ ందించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంధర్, ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రాడ్యుయేట్ సంఘం అధ్యక్షులు సయ్యద్ సర్దార్ పాషా, ఏటూర్‌నాగారం ప్రధానోపాధ్యాయులు సదానందం, మాజీ ఎంపిటిసి వేల్పుల సమ్మక్క, ఏపిపిసి అధ్యక్షురాలు కుమారి, ఎన్ఆర్ స్వామి, పర్వతాల భిక్షపతి, జగన్ కుమర్, రామారావు, సతీష్, సాంబయ్య, రాజ్‌కుమార్, రామకృష్ణ, సమ్మక్క, ఝాన్సీ, నీలమ్మ, పాఠశాల విద్యార్థినీ , విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*మునుగోడు,10జూలై,ప్రభాతవార్త:*



మునుగోడు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొమ్మాటి రాములు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు ముదిరాజ్ రాములు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి,వారికి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్ఫూర్తితోనే బాధలో ఉన్న కుటుంబాలకు తోచినంత సహాయం చేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలువేరు సుదర్శన్,రావిరాల కుమారస్వామి, ఎరసాని యాదయ్య, దుబ్బ ప్రభాకర్, దొమ్మాటి లింగస్వామి, రేవెల్లి సైదులు,తదితరులు ఉన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

*మునుగోడు,10జూలై,ప్రభాతవార్త:*

మండలంలోని చీకటిమామిడిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్‌రావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్ పర్సన్ అనంత లింగమ్మ, మాజి ఎస్ఎంసి చైర్మన్‌లు జీడిమడ్ల లింగయ్య,పాఠశాల దాత తేలుకుంట్ల ధనలక్ష్మి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు గాదరి పారిజాత, నంద ధనలక్ష్మి,బీరవోలు జ్యోతి, గొడ్డెటి నరసింహ, పాఠశాల ఉపాధ్యాయులు యాదమ్మ,నూర్జహాన్, శ్రీను,ధనలక్ష్మి, చంద్రరేఖ, అంగన్వాడీ టీచర్ విజయ, పిఏసిఎస్ మాజి డైరెక్టర్ తాటికొండ సైదులు, వివోఏ రామసహాయం లలితరెడ్డి,దూదిమెట్ల నరసింహ, గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# కౌలు రైతులకు గుర్తింపు కార్డుల ఇవ్వాలి

..బండ శ్రీశైలం



**మర్రిగూడ,10జులై,ప్రభాతవార్త:** కౌలు రైతులకు రుణం గుర్తింపు కార్డులు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం మర్రిగూడ మండల పరిధిలోని తుమ్మడపల్లి,తిరుగండ్ల పల్లి గ్రామాల్లో కౌలు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు వారి సమస్యలను వివరించారు. కౌలు రైతులకు పంట రుణాలు, రుణమాఫీ ప్రభుత్వం అందజేయాలని అన్నారు.వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా పంట రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగు చేసే రైతులకు వయసుతో నిమిత్తం లేకుండా రైతు భీమా, ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.యాదయ్య, కొట్టం యాదయ్య, నీలకంఠం రాములు, చెల్లం ముత్యాలు, కాగు వెంక టయ్య, శిరసవాడ జంగయ్య,శిరసవాడ చిన్న జంగయ్య, వడ్లకొండ ఎల్లయ్య, జంగయ్య, మల్లయ్యాయ, రామచంద్రారెడ్డి, పాల్గొన్నారు.

# ఘనంగా మంగ్యనాయక్ జన్మదిన వేడుకలు

*కొండమల్లేపల్లి, జూలై 10 ప్రభాతవార్త:*



యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముడావత్ మంగ్య నాయక్ జన్మదిన వేడుకలను బుధవారం మన కార్యాలయం – మనందరి కార్యాలయంలో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు మంగ్యనాయక్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి ఆయనతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మాజీ సర్పంచ్ కొర్ర లచ్చిరాంనాయక్, మాజీ ఎంపీటీసీ జాగటి సుమలతభాస్కర్, ఏకుల సురేష్, కూర సిద్దు, బచ్చనబోయిన అనిల్‌కుమార్ యాదవ్, ఇసా_వత్ సురేష్, రమేష్ నాయక్, యాదగిరి, బద్దునాయక్, శంకర్,అంజి తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌డి పట్టా పొందిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

*చింతపల్లి,10జులై,ప్రభాతవార్త:*

చింతపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పని చేస్తున్న తెలుగు అధ్యాపకులు మల్లికేడి రామ్ చందర్జీ మహాశ్వేతాదేవి-కేశవరెడ్డి నవలల్లో గిరిజన జీవన చిత్రణపై పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా బుధవారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు డాక్టర్ రామ్ చందర్జీని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రైస్ ఉన్నిసాబేగం, యతీష్ కుమార్, గౌతం బాబు, ఆంజనేయులు, వెంకన్న, దోరతి, ఉషారాణి, శశిరేఖ, గిరిజకుమారి, సృజన, ఉమాదేవి, విజయ్ కుమార్, భార్గవ్, సంజీవరెడ్డి,సరిత,తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్‌సరఫరా నిలిపివేత

*కట్టంగూర్,జూలై 10,ప్రభాతవార్త*

మండలంలోని అయిటిపాములలో విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్‌సరఫరాను నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ అధికారి ట్రాన్స్‌కో ఆర్.యన్.జె.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆయన వివరాలను వెల్లడిస్తూ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా అయిటి పాముల సబ్‌స్టేషన్ పరిధిలో అయిటిపాముల, రసూల్‌గూడెం, రామచంద్రా పురం, గంగదేవిగూడెం, మారెమ్మగూడెం, మార్తవారిగూడెం గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

### ఆశ్రమ పాఠశాలలా...

# పశువుల ఆశ్రమాలా..?

**మొదటి పేజీ తరువాయి**

మేత మేస్తూ పాఠశాల ప్రాంగణంలో ఉన్న బురద గుంటలో బొర్లుతుంది. ఆ ప్రాంతమంతా గడ్డి పెరిగి దోమలతో నిండి ఉంది. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై విద్యార్థుల రక్షణ కల్పించాల్సిన పాఠశాల ఉపాధ్యాయులు ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పాఠశాలకు వచ్చే దారిలో అంతా బురదమయంగా ఉంది. బురద నీటిపై దోమలు వృద్ధి చెంది అవకాశం ఎక్కువగా ఉంది. కనీసం ఆప్రాంతంలో ఉన్న మురుగు నీటిపై ఆయిల్ బాల్స్ వేసే ప్రయత్నాలు కూడా అధికారులు చేయలేదు

**గిరిజన బాలుర ఆరోగ్యంపై పట్టింపు లేదా..?**

బ్రాహ్మణపల్లి ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాల వసతి గృహం






ముందు చెత్త కుప్పలు కంపు కొడుతున్నాయి. కిచెన్ షెడ్డుకు దగ్గరగామెయిన్ గేటు పక్కనే వ్యర్థాల కుప్పలు ఉన్నాయి. ఈ వర్షాకాలంలో ఆ చెత్త కుప్పలపై దోమలు వృద్ధి చెంది పలు విషజ్వరాలకు దారి తీసే పెను ప్రమాదం ఉంది. ఉన్నత విద్యాధికులైన ఉపాధ్యాయులకు కనీసం పరిసరాల పరిశుభ్రత పాటించాలనే సామాజిక బాధ్యత లేదా అని ఆ దారి వెంట నడిచి వెళ్లే గిరిజనులు ముక్కున వేలు వేసుకుంటున్నారు. రోజురోజుకి ఏజెన్సీ ప్రాంతంలో కుంటుపడుతున్న గిరిజన విద్యా వ్యవస్థపై ఐటిడిఏ ఎంత నిర్లక్ష్యంగా ఉందో ఉదాహరణకి ఈ చిన్న సంఘటన చాలు. అధికారులు సమీక్షలు ఎన్ని నిర్వహించిన విద్యా వ్యవస్థలో మార్పు రాదు. క్షేత్రస్థాయిలో గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పర్యవేక్షణ మెరుగుపడాలి. ఐటీడీఏ పీవో బ్రాహ్మణపల్లి ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలను సందర్శిస్తే ఏమైన మార్పు కనపడుతుందేమోనని గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు ఆశిస్తున్నారు.

# మహ్మద్ హుస్సేన్ అక్రమ అరెస్ట్ అమానుషం

**మొదటి పేజీ తరువాయి**

గతంలో మావోయిస్టు పార్టీ అనుబంధ సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) కోల్‌బెల్ట్ ఏరియా ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన ఆ రోజులలో అరెస్ట్ అయి దాదాపు పది సంవత్సరాల పాటు జైలు జీవితం అనుభవించి, ప్రస్తుతం పది సంవత్సరాల కాలంగా సామాన్య జీవితం గడుపుతున్న మహమ్మద్ హుస్సేన్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ తీవ్రంగా ఖండించారు. బుధవారం గోదావరిఖని మీడియాకు పంపిన ఒక సుదీర్ఘ ప్రకటనలో ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు భావజాలాన్ని అంతం చేయడానికి పన్నుతున్న కుట్రలలో భాగంగానే హుస్సేన్ లాంటి 73 సంవత్సరాల వృద్ధులపై కూడా అక్రమ అరెస్ట్‌లు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. పది సంవత్సరాలుగా సాధారణ జీవితం గడుపుతున్న హుస్సేన్‌ను పోలీసులు ముందు కిడ్నాప్ చేసి, ఆ తర్వాత అరెస్ట్‌గా చిత్రీకరించారని ఆయన అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాలతో ఆర్‌కె 1 రోడ్డు ప్రాంతంలో మందమర్రి సిఐ, ఎస్ఐ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఒక వ్యక్తి నల్లని బ్యాగ్ భుజాన వేసుకొని వెల్తు కనిపించాడని, అతనిని ఆపే ప్రయత్నం చేయగా, అతను పారిపోయే ప్రయత్నం చేయగా, అతనిని పరుగెత్తి పట్టుకొని చెక్ చేయగా, బ్యాగ్‌లో డాక్యుమెంట్లు, కరపత్రాలు, వాల్ పోస్టర్లు దొరికాయని, అతన్ని విచారించగా, తాను మావోయిస్టు పార్టీలో పని చేస్తున్నట్లుగా ఒక కట్టు కథను సృష్టించినట్లు జగన్ తెలిపారు. పోలీసుల కట్టు కథ అక్కడే అర్థమవుతుందని, 73 సంవత్సరాల వృద్ధుడు పరుగెత్తడం అంటేనే ప్రజలకు పోలీసుల కథ అర్థం చేసుకుంటారని ఆయన అన్నారు. హుస్సేన్ జమ్మికుంటలో ఒక సామాన్య జీవితం గడుపుతుంటే ఆయనను తీసుకు వచ్చి మావోయిస్టు అని అబద్ధాలు చెప్పడం ప్రజలు చాలా సులభంగా గుర్తిస్తారని ఆయన తెలిపారు. ప్రజలు ఏది చెప్పినా నమ్ముతారు అని కేవలం పోలీసులు, ఫాసిస్ట్ పాలకులు మాత్రమే అనుకుంటారని, ఆయా ప్రభుత్వాలు మహమ్మద్ హుస్సేన్ లాంటి సాధారణ జీవితం గడుపుతున్న వృద్ధులపై మావోయిస్టు పార్టీ కేసులు పెట్టడాన్ని ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు తీవ్రంగా ఖండించాలని, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని జగన్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

**దావోస్ ఒప్పందం ప్రకారమే ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నారు...**

జనవరి నెలలో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశీయ, విదేశీయ కార్పొరేట్లతో ఎన్నడూ లేని విధంగా రూ.37,870 కోట్ల పెట్టుబడులను ఒప్పందం కుదుర్చుకున్నారని మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ తెలిపారు. ఇందులో ఒక అదాని గ్రూప్ వాటానే రూ.12,400 కోట్ల పెట్టుబడి ఉందని, విద్యుత్ డేటా సెంటర్, ఏరోస్పేస్, డిఫెన్స్, సిమెంట్, గ్రీన్ ఎనర్జీ తదితర రంగాలలో అదాని గ్రూప్ పెట్టుబడులు పెడుతుందని ఆయన తెలిపారు. అందులో భాగంగానే దక్షిణ తెలంగాణ విద్యుత్ సంస్థ (టిజిఎస్‌పిడిఎల్) పలు సర్కిళ్లను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే కుదుర్చుకున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికే పాత బస్తీలో విద్యుత్ బకాయిలు వసూళ్లను అదాని సంస్థకు అప్పగించారని, విద్యుత్ భూగర్భ లైనన్లు వేసే పని కూడా అదాని గ్రూప్‌కు అప్పగించారని, కార్పొరేట్లతో ఒప్పందాలు కుదుర్చుకున్న తరువాత ప్రజా వ్యతిరేక విధానాలు అమలవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఇలాంటి ఒప్పందాల ఫలితంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్గత ఒప్పందాలు చేసుకొని సింగరేణి బ్లాక్‌లను అమ్మకానికి సిద్ధం అయ్యారని, దీంతో కార్మికులు సింగరేణి బ్లాక్‌లను ప్రైవేటీకరణకు వ్యతి రేకంగా ఉద్యమాలు చేపట్టారని, ఈ ఉద్యమాలను అణిచివేయడానికే నాయకత్వం వహిస్తున్న వారిపై మావోయిస్టుల ముద్ర వేసి అరెస్ట్‌లకు పూనుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రాన్ని రాష్ట్ర సంపదలను సామ్రాజ్య వాదులకు, బడా పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టడానికి ఉద్యమ కారులపై ఉక్కు పాదం మోపుతున్నారని, అక్రమ అరెస్ట్‌లు కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. డీఎస్సీ ఉద్యోగాల కోసం పరీక్షలకు ప్రిపేర్ కోసం ఒక నెల వాయిదా వేయాలని కోరిన విద్యార్థులపై కేసులు పెట్టి అరెస్ట్‌లు చేశారని, అరవెంకటాపురం దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరుతో మారణ హోమం సృష్టిస్తున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. మావోయిస్టులను నిర్మూలించడానికి అదనపు సాయుధ బలగాలు, నిధులు కావాలని ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ క్యాంప్‌లను ఏర్పాటు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి గ్రామంలో ములుగు జిల్లా వెంకటాపురం మండలం అలుబాక గ్రామంలో ఏర్పాటు చేయాలని వామపక్ష తీవ్ర వాద జిల్లాలుగా గతంలో ఉండి తొలగించిన మూడు జిల్లాలను సెక్యూరిటీ రిలేటెడ్ ఎక్స్ పెండేచర్ (ఎస్ఆర్ఈ) స్టేట్‌ను తిరిగి కొనసాగించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి కోరారని జగన్ తెలిపారు. ప్రజా ప్రయోజనాల కోసం, ప్రజాస్వామిక వాదులు, పౌర హక్కుల సంఘాలు, ప్రజాహితం కోరుతున్న వారందరూ అక్రమ అరెస్ట్‌లను ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని జగన్ ఆ ప్రకటనలో కోరారు.




### రూ. కోటి 70 లక్షలతో ఊర చెరువు

# మరమ్మతులు పూర్తి...

**-చెరువు ఆయకట్టు పూర్తిస్థాయి సాగు**

**-ఐబి సిఈ విజయభాస్కర్**

**-చెరువు మరమ్మతు పనుల పరిశీలన**

*గణపురం, జూలై 10, ప్రభాతవార్త*



మండలంలోని ధర్మారావుపేట ఊర చెరువు మరమ్మత్తు పనులు పూర్తయ్యాయని ఐబి సిఈ విజయభాస్కర్ అన్నారు. బుధవారం చెరువు మరమ్మతు పనులు చివరి దశకు చేరగా పూర్తయిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల వల్ల ఊర చెరువుకు పలుచోట్ల గండ్లు పడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని పంటలు కూడా పండని పరిస్థితిలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రూ. కోటి 70 లక్షలతో మరమ్మతు పనులు చేపట్టడం జరిగిందన్నారు. గండ్ల పూడ్చివేతతో పాటు గైడ్ వాల్ నిర్మాణం నూతనంగా ఏర్పాటు చేసిన కట్టలకు రాళ్లతో తెట్టేను ఏర్పాటు చేయడంతో పాటు మత్తడికి కూడా మరమ్మత్తులు పూర్తి చేయడం జరిగిందన్నారు. పనులు చివరి దశకు చేరాయని అందులో భాగంగానే పనులను పరిశీలించడం జరగిందని ఆయన తెలిపారు. ఈ వ్యవసాయ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని పూర్తిస్థాయి ఆయకట్టు సాగవుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఆయన వెంట ఎస్పీ మోహన్‌రావు ఈఈ వెంకటేశ్వర్లు డిఈఈ బసవ ప్రసాద్ గౌడ్, ఏఇలు తదితరులున్నారు.

## నేడు నీటి సరఫరా బంద్

**కొనసాగుతున్న మరమ్మతు పనులు**

*పోచమ్మ మైదాన్, జులై 10, ప్రభాతవార్త*

హన్మకొండ పరిధి ఎన్‌జిఓఎస్ కాలనీ వద్ద మిషన్ భగీరథకు చెందిన వాల్వ్ దెబ్బ తిన్న క్రమంలో మరమ్మతు పనులు కొనసాగుతున్నందున్న గురువారం ఒక రోజు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని, నగర ప్రజలు సహకరించాలని బల్దియా ఇఇ రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హన్మకొండ పరిధిలోని బాలసముద్రం శ్రీనివాస కాలనీ అడ్వకేట్స్ కాలనీ ప్రాంతాల్లో గురువారం నీటి సరఫరా జరగదని ప్రజలు గమనించాలని ఈఈ కోరారు.

## డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల పరీక్షలకు అభ్యర్థులు హాజరు కావాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**

*ములుగు జిల్లా, జులై 10, ప్రభాతవార్త*



ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 11, 13, 14, 15వ తేదీలలో టైపింగ్ పరీక్షలు నిర్వస్తున్నట్లు బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టుల భర్తీకి మే 15న నోటిఫికేషన్ నెం. 02/2024, తేదీ 15.05.2024 ద్వారా తేదీ 17.05.2024 నుండి 22.05.2024 వరకు ధరఖాస్తులు స్వీకరించడమైనదని, తేది. 11.06.2024న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్‌ను వెబ్‌సైట్ హెచ్‌టి టిపియస్ : ములుగు.తెలంగాణ.గౌట్.ఇన్‌లో పొందుపరిచి అభ్యర్ధనలు స్వీకరించ డమైనదని తెలిపారు. 10 డేటీ ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు 626 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అందులో అర్హులైన 502 మందికి టైపింగ్ పరీక్షను గోవిందరావుపేట మండలం పస్రా జడ్పీహె చ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు అప్లికేషన్ అక్నానాలెడ్జ్మెంట్ కార్డ్, ఫోటో కలిగిన గుర్తింపు కార్డుతో పరీక్షకు హాజరుకాగలరని పేర్కొన్నారు. సందేహాలు నివృత్తికి హెల్ప్ డెస్క్ ఫోన్ నెం. 7013952246కి ఆఫీస్ సమయంలో (ఉదయం 10.30 నుండి సాయంత్రం 05.00 వరకు) సంప్రదించాలని తెలిపారు.

# శిథిల భవనాల గుర్తింపును వేగవంతం చేయండి

### నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టండి
### నగర మేయర్ గుండు సుధారాణి
### టౌన్‌ప్లానింగ్ అధికారులతో సమావేశం

*పోచమ్మ మైదాన్, జులై 10, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ నగరంలోని శిథిల భవనాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని నగర గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో బల్దియా వ్యాప్తంగా వరంగల్, హన్మకొండ, కాజీపేట మూడు నగరాల్లోని 66 డివిజన్లలో శిథిలావస్థలో ఉన్న పురాతన భవనాలకు గుర్తించి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తక్షణమే ముందస్తు చర్యలు చేపట్టాలని, రాబోయే 4 నెలల కాలంలో ఎలాంటి సెల్లార్ల నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంతు ముందు తవ్విన ప్రాంతాల్లో పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు నిల్వ ఉండే అవకాశం గల సెల్లార్‌లో నీటిని బయటికి పంపడానికి వీలుగా మోటార్లు ఏర్పాటు చేసుకుని సన్నద్ధంగా ఉండాలని, సెల్లార్ ప్రాంతాల్లో విద్యుత్ ఉపకరణాలు (ప్యానల్ బోర్డులు) ఉంటే వాటిని వెంటనే మొదటి అంతస్తులో ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.

**అనుమతులు లేని లేఔట్లను గుర్తించాలి**

గ్రేటర్ వరంగల్ నగర శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా లేఔట్లు చేయడానికి వీలు లేదని, అలాంటి వాటిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగానికి వచ్చే గ్రీవెన్స్ ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఎసిపి శ్రీనివాస్ రెడ్డి, ఐటి మేనేజర్ రమేష్, టిపిఎస్‌లు, టిపిబిఓలు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ఇచ్చిన
# హామీలను నెరవేర్చాలి

### వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
### కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*



రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వరంగల్ బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్‌లో పిలుపు సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు వరంగల్ కలెక్టరేట్ ఏదుట బుధవారం ధర్నా చేశారు. అనంతరం వరంగల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని కానీ, ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. వరి క్వింటాకు రూ.500 బోనస్, డిసెంబర్ 9వ తేదీలోపు రూ.2 లక్షల రుణమాఫీ, రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15వేల రైతు భరోసా, అన్ని పంటలకు మద్దతు ధరకు కొనుగోలు, పంటల బీమా, రైతు కమిషన్ ఏర్పాటు, ప్రతి ఎకరాకు సాగునీరు తదితర హామీలు ఇచ్చిందని తెలిపారు. ఇందులో ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లోనే అమలు చేస్తామని పదేపదే చెప్పారు. కానీ, గడువు పూర్తయిన హామీల అమలులో విఫలం చెందారని విమర్చించారు. కాంగ్రెస్ పాలన గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదికిగానే ఉందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఒక కుటుంబ పాలన పోయి, మరో కుటుంబ పాలన వచ్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి శేషాద్రి, పరకాల అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి పగడాల కాళీప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయచందర్‌రెడ్డి, రత్నం సతీష్, పార్లమెంట్ కో కన్వీనర్ అల్లం నాగారాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

### -హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



గ్రామీణ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని వారికి కావలసిన ప్రోత్సహకాలు, ప్రభుత్వం అందిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుదవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మహిళా శక్తిపై డిఆర్‌డిఎ మెప్మా వ్యవసాయ శాఖ పశుసంవర్ధక శాఖల అధికారులతో మహిళా శక్తిపై ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ సంవత్సరం 133 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినట్లు తెలిపారు. త్వరలోనే మహిళలకు మీసేవా కేంద్రాలు, డైరీ ఫామ్‌లు పెట్టిస్తామని మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టించామని తెలిపారు. మహిళా సంఘాలకు ఏమేమి పథకాలు ఉన్నాయని వివరించారు. మీరు వ్యక్తిగతంగా కాకుండా సమిష్టిగా ఆలోచించి ఎక్కువ నిధులను పొంది మీ యొక్క యూనిట్లపై ఖర్చు పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో మీ ఆలోచన వివరించడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల స్థాయిలో కమిటీల ద్వారా వారి అభిప్రాయాలను తెలియజేస్తే దానికి అనుగుణంగా జిల్లా స్థాయిలో చర్చించి అమలు చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. జనాభా ప్రతిపాదికన మీరు యూనిట్లు ఏర్పాటు చేస్తే అవి ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. మహిళా శక్తి పథకం ద్వారా 14 పతకాలు ఉన్నట్లు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళా శక్తి కార్యక్రమాలు సమన్వయం చేయడానికి జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా శక్తి కింద మీరు తయారు చేసే ఉత్పత్తులకు మంచి గుర్తింపు ఉండాలని అన్నారు. మీరు ఇచ్చిన టార్గెట్‌ను చేరుకోవాలని వారం రోజుల్లో యూనిట్లు ఎంపిక చేయాలని యూనిట్లకు ఎంపికైన వారికి ట్రేనింగ్ ఇచ్చిన వారిన సమర్థులుగా తయారు చేయాలని అన్నారు. కొత్త యూనిట్లు ఆగస్టు మొదటి వారంలో ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిఆర్‌డివోపీడీ నాగపద్మజ, ఎడ్లియం శ్రీనివాస్,పవు సంవర్ధక శాఖ డీడీ శ్రీనివాస్, మెప్మా, అధికారి రజిని రాణి, వ్యవసాయ శాఖ అధికారి దామోదర్‌రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ డీజీపీగా
## జితేందర్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

రాష్ట్ర కొత్త డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్‌ను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత డీపీజీ రవిగుప్తాను హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ చేసింది. 1992 ఐపిఎస్ బ్యాక్ అధికారి అయిన జితేందర్ నిర్మల్ ఏఎస్పీగా, బెల్లంపల్లి అదనపు ఎస్పీగా, మహబూబ్‌నగర్, గుంటూరు జిల్లాల ఎస్పీగా, విశాఖ రేంజ్ డీఐజీగా పని చేశారని ప్రస్తుతం హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు.






## హనుమకొండ డిఇఓగా వాసంతి

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 10, ప్రభాత వార్త:*



హనుమకొండ జిల్లా విద్యా శాఖ అధికారిగా వరంగల్ డిఈఓ డి.వాసంతి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. హనుమ కొండ డిఈఓగా వాసంతికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం డిఇఓగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అబ్దుల్ హై దీర్ఘకాలిక సెలవులపై వెళ్లారు. వాసంతి గతంలో కూడా హనుకొండ జిల్లా విద్యాశాఖ అధికారాలు నిర్వహించిన దృష్ట్యా ప్రభుత్వం ఆమెకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా వాసంతి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ బడులను బలోపేతం చేసే దిశగా ప్రయత్నం చేస్తానని అన్నారు.

## ఏనుమాముల మార్కెట్
## కార్యదర్శిగా నిర్మల

### భాద్యతల స్వీకరణ

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*



ఆసియాలోని పెద్ద మార్కెట్ అయినా వరంగల్ ఏనుమాములు వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా పోలెపాల నిర్మల నియమితులయ్యారు. ఈ మేరకు మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన సంగయ్య ఏప్రిల్ 31న రిటైర్ అయ్యారు. ఆ స్థానంలో ఇన్‌చార్జ్‌గా కార్యదర్శిగా జమ్మికుంట మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి బాధ్య తలు అప్పగించారు. తాజాగా ఆ స్థానంలో నిర్మలకు నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. నిర్మల గతంలో ఆరు నెలలు ఇక్కడ ఇన్‌చార్జ్ కార్యదర్శిగా పని చేసిన అనుభవం కూడా ఉంది. కాగా, ఇప్పటి వరకు మార్కెట్‌కు చైర్మన్ లేక పోవడంతో పాటు ఇన్ని రోజులు ఇన్‌చార్జ్ కార్యదర్శితో నడిపించారు. మార్కెట్‌లో ఉన్న పలు సమస్యలను త్వరగా పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. అలాగే త్వరలో మార్కెట్ కమిటీ చైర్మన్‌ను కూడా నియమిస్తారని గుసగుసలు వినపడుతున్నాయి.

### పథకాల అమలుకు
# ప్రత్యేక చర్యలు

### కలెక్టర్ సత్య శారదా

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాల అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వనమహోత్సవం, అమ్మ ఆదర్శ పాఠశాల పురోగతి, పారిశుధ్యం, మంచినీటి సరఫరా, సీజనల్ వ్యాధులు, మహిళా శక్తి క్యాంటీన్, ప్రజాపాలన తప్పుల సవరణ, ఇతర అభివృద్ధి పనల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటే లక్ష్యం 25.58 లక్షలు కాగా, ఇప్పటి వరకు 45 శాతం సాధించామని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రభలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా లబ్ధిదారుల దరఖాస్తుల సవరణను వేగవంతంగా సరిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, డీఆర్‌డీఓ కౌసల్యదేవి, తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాలకు అతీతంగా పేదలకు సంక్షేమపథకాలు

**- కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే**

*పాలకుర్తి, జూలై 10 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాజకీయాలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాలను అందచేస్తామని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోగల ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన మహిళలకు కళ్యాణలక్ష్మీ చెక్కులను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలులోకి తీసుకవచ్చిందన్నారు. సంక్షేమ పథకాల అమలుకోసం రాజకీయాలకు చోటులేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రతి పేదవాడు లబ్ధిపొందాలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం అన్నారు. పేదలపట్ల గత బీఆర్ఎస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడిందని విమర్శించారు. కళ్యాణ లక్ష్మీ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు చెక్కులను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను తీసుకొని లబ్ధిదారులకు న్యాయం చేస్తామన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం హయాంలో పథకాల అమలులో వివక్ష ఉండబోదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరూ లబ్ధిపొందడమే ధ్యేయం అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిపొందేందుకు లబ్ధిదారులు ఎవరూ లంచాలు ఇవ్వకూడదని సూచించారు. ఎవరైనా లంచాలు అడిగినా అవినీతికి పాల్పడినా తనదృష్టికి తీసుకరావాలన్నారు. అవినీతి రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతీ ఒక్కరు మార్పును ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీడీవో ఎ.రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఎన్ఆర్ఐ శరత్‌చంద్ర, ఏఆర్ఐ రాకేష్, జలగం కుమార్, జి.ఆదినారాయణ, గోనె మమేందర్‌రెడ్డి, చిలువేరు కృష్ణమూర్తి, బొమ్మగాని భాస్కర్, నలమాస రమేష్, భూమ రంగయ్య, పోగు శ్రీనివాస్, లావుడ్య భాస్కర్, గాదెపాక భాస్కర్, బండిపెల్లి మణెమ్మ, మాదాసు హరీష్, ఐలష్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ



వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

*జనగామ కలెక్టరేట్, జూలై 10 ప్రభాతవార్త :*



తెలంగాణ ఔట్‌సోర్సింగ్ మున్సిపల్ కంప్యూటర్ ఆపరేటర్ అసోసియేషన్ తరుపున జనగామ మున్సిపాలిటీ ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్, జనగామ జిల్లా టీఎన్‌జీఓఎస్ ఔట్ సోర్సింగ్ యూనియన్ జాయింట్ సెక్రటరీ అన్నం సత్యపాల్ బుధవారం జిల్లా కలెక్టర్‌కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం సత్యపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ల విధులు, బాధ్యతలకు భిన్నంగా మున్సిపాలిటీలు, కార్పోరేషన్ల ఆపరేటర్ల విధులు తామే బాధ్యతలు నిర్వహిస్తున్నామని, అదేవిధంగా మున్సిపాలిటీ కంప్యూటర్ ఆపరేటర్లమైన మేము పట్టణ ప్రగతి, స్వచ్ఛభారత్, హరితహారంతోపాటు ప్రజాసంక్షేమ కార్యక్రమాలతోపాటు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో కూడా ఎన్నికలలో పూర్తిస్థాయిలో విధులు నిర్వహించామన్నారు. ప్రభుత్వం నిర్వహించే అనేక కార్యక్రమాలు మున్సిపాలిటీల ద్వారా నిర్వహించబడుతున్నాయని, అనేక కార్యక్రమాలకు సంబంధించిన రిపోర్టులు, కార్యాలయ నిర్ణీత సమయంతో సంబంధం లేకుండా అడిగిన వెంటనే తయారుచేసి పంపించడం జరుగుతుందన్నారు. కానీ ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్లమైన తమకు నిర్ణీత వయోపరిమితి దాటిపోయినందున వయసు రిత్యా ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత లేదని మా వేతనాలలో ఇఎస్ఐ ప్రయోజనం కోల్పోయామన్నారు. అందుచేత తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఆరోగ్యభద్రతకై ఆరోగ్యభీమా వంటి పథకాలు అమలుచేయాలని, అలాగే మున్సిపల్, కార్పోరేషన్లలో కంప్యూటర్ ఆపరేట్ల పేరుతో విధులు నిర్వహిస్తున్న మా కేటగిరిని గతంలో ఔట్‌సోర్స్ సిబ్బందికి వేతనాల చెల్లింపుకొరకు చేసిన జీఓలలోని డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు కాకుండా సిస్టం ఏదేని ఒక నూతన పోస్టు క్రియేట్‌చేసి మున్సిపల్, కార్పోరేషన్లలో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లమైన తమకు ప్రభుత్వం నాడుజారీచేసిన జీ.వి.ఎంఎస్ నెం.970ఫైనాన్స్ అనుసరించి నెలకు రూ.36,140 వేతనం చెల్లించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## స్నేహబాంధవ్యాన్ని చాటుకున్న చిన్ననాటి స్నేహితులు

**- రూ.6.80లక్షలు ఎఫ్‌డి బాండ్ అందచేత**

*జనగామ టౌన్, జూలై 10 ప్రభాతవార్త :*



నేటి సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో స్నేహానికి విలువ లేకుండా బంధాలకు బాధ్యత లేకుండా ఉన్న ఈ సమాజంలో ఒకే కడుపున పుట్టక ఎ ో ం ఖ న ా అన్నదమ్ముల వలే కలిసి ఉన్న ఆ స్నేహితులందరూ ఆ కుటుంబానికి ధైర్యంగా ఉండి వారి మంచిచెడులను, కుమారుడి చదువులకు అవసరమయ్యే ఖర్చులను కూడా చూసుకుంటామని భవిష్యత్‌లో కూడా వారికి ఎటువంటి కష్టంరాకుండా మేమందరం అండగా ఉంటామని భరోసా ఇచ్చిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలో నెలకొంది. జనగామలోని శాలసంఘంలోని కొండా నర్సింహులు 45సంవత్సరాల వయసులోనే అనారోగ్య కారణాల వల్ల అంతిమ లోకాలకు వెళ్లి కుటుంబానికి మిత్రులందరిని శోకసంద్రంలో ముంచాడు. పట్టణంలోని శిశుమందిర్‌లో 1993-94సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులలో ఒకరైన కొండా నర్సింహులు అనారోగ్య కారణాల వల్ల అంతిమలోకాలకు వెళ్లి వారి కుటుంబానికి వారి కుమారుడికి తీరని బాధను మిగిల్చారు. అలాంటి పరిస్థితుల్లో చిన్ననాటి స్నేహితులు వారియొక్క స్నేహా బాంధవ్యాన్ని చాటుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబాన్ని ఆదుకోవడానికి బుధవారం చిన్ననాటి మిత్రులు పదిమంది కలిసి ఆ కుటుంబానికి వారి కుమారుని విద్య గురించి చేయూత కోసం రూ.6.80లక్షలు ఫిక్స్ డిపాజిట్ చేసి వారి కుమారుడు, భార్యకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు జైనరమేష్, తమ్మిశెట్టి సతీష్, కందుకూరి రాజు,టి. రమాకాంత్, ప్రసాద్, జి.కృష్ణ, అల్లాడి రామకృష్ణ, మాధారపు రవి, గంగిడి విజయభాస్కర్, ఎం.ప్రశాంత్, పి.శ్రవణ్, ప్రతాప్‌రెడ్డి, పాముకుంట్ల ప్రసాద్, కంచర్ల శ్రీనివాస్ తదితర మిత్ర బృందం పాల్గొన్నారు.

## ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె వర్ధంతి

*పాలకుర్తి, జూలై 10 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ మండే డాగురె 173వర్ధంతి సందర్భంగా మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు రాపోలు రాము ఆధ్వర్యంలో బుధవారం లూయిస్ మండే డాగురె చిత్రపటానికి పాలకుర్తి మండల ఫోటోగ్రాఫర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పట్టూరి శ్రీనివాస్,గౌరవ అధ్యక్షుడు ఎడవెల్లి వెంకన్న, కార్యదర్శి గజ్జిరాజు, ఉపాధ్యక్షుడు గుడికందుల నాని,ప్రధాన కార్యదర్శి చిన్నబోయిన అశోక్, కోశాధికారి చిలుముల్ల బాబు, రాపోలు లక్ష్మణ్, బొమ్మగాని ప్రదీప్, వర్ధమన్ శ్రీనివాస్, సోమన్న, సతీష్, మహేష్, రమేష్,రమణశ్రీ సురేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి అంగడి వేలం వాయిదా

*రఘునాథపల్లి, జూలై 10 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలకేంద్రంలో ప్రతీ గురువారం నిర్వహించే అంగడివేలం వాయిదా వేసినట్లు మండల స్పెషల్ ఆఫీసర్‌రాజేందర్ తెలిపారు. గత సంవత్సరం అంగడివేలం 30లక్షలకు గందే ప్రవీణ్ అంగడి వేలాన్ని దక్కించుకొని సంవత్సరంపాటు కొనసాగించారు. మొన్నటివరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అంగడి వేలాన్ని వాయిదా వేశారు. బుధవారం మండలకేంద్రంలోని కమ్యూనిటి హాల్‌లో జరిగిన అంగడి వేలాన్ని స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, ఎంపీవో వెంకటేశ్వర్లు సమక్షంలో నిర్వహించగా సీక్రెట్ టెండర్‌లో అధికారులు ప్రకటించిన వేలం కంటే తక్కువ కోట్ చేయడంతో అధికారులు ఓపెన్ టెండర్ నిర్వహించారు. అధికారులు నిర్వహించిన అప్సెట్ ప్రైస్ కంటే తక్కువ వేయడంతో అధికారులు ఈనెల 15వ తేదీకి వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన డీఏవో

*బచ్చన్నపేట, జూలై 10 ప్రభాతవార్త :*



మండలం లోని తమ్మడపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకాధికారి వినోద్‌కుమార్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీ సెంటర్‌లో ఉన్న తల్లులు,బాలింతలు 3నుంచి 6సంవత్సరాల పిల్లలకు అందుతున్న అంగన్‌వాడీ సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పిల్లల బరువు, ఎత్తులను పరిశీలించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులకు, బాలింతలకు, గర్భిణీలకు పోషకాహార లోపం అతి తీవ్ర పోషకాహారం లోపం గల పిల్లలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందిస్తున్న సేవలను పిల్లల తల్లిదండ్రులు గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామప్రజలు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. అలాగే గ్రామంలో గల నర్సరీ, తడి చెత్త పొడిచెత్త డంపింగ్ షెడ్‌ను ఎంపీడీఓతో కలిసి పరిశీలించారు.

## ముత్తినేని వీరయ్యను కలిసిన పెరికసంఘం నాయకులు

*బచ్చన్నపేట, జూలై 10 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన ముత్తినేని వీరయ్యను పెరుకసంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. బుధవారం ఆయన మలక్‌పేటలోని వికలాంగుల కార్పోరేషన్ భవనంలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జనగామ జిల్లా పురగిరి క్షత్రియ పెరికసంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తినేని వెంకటరమణ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రాము, రాష్ట్ర పురగిరి క్షత్రియ పెరికసంఘం ఉపాధ్యక్షులు ముత్తినేని ఉపేందర్, జిల్లా పెరిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సందెల బాల సిద్దులు, జిల్లా యూత్ అధ్యక్షులు మల్యాల హరినాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పేపర్ లీకేజ్‌కి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

*నర్సంపేట, జులై 10, ప్రభాతవార్త*

నీట్ పేపర్ లీకేజ్‌కి నైతిక బాధ్యత వహిస్తూ మోడి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని పీడీఎస్‌యూ, పీవైఎస్ ఆధ్వర్యంలో మోడి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. బుధవారం స్థానిక నర్సంపేటలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పీవైఎస్ ప్రధాన రాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజేందర్, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరిగే కేజీ టూ పీజీ వరకు విద్యాంస్థల బంద్‌లో భాగంగా గిర్నిబావి సెంటర్లో విద్యార్థులచే నిరసన వ్యక్తం చేస్తూ విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న వివక్షతను ఎండగట్టాలని విద్యార్థులను చైతన్యప్రదంపై విద్యాహక్కుల సాధించుకోవడానికి రేపటి హక్కుల కోసం పోరాటలు నిర్వహించాలని లేకుంటే రాష్ట్రంలో దేశంలో విద్యారంగంపై జరుగుతున్న దోపిడిని ఎండకట్టకుంటే విద్యారంగానికి భవిష్యత్తు లేకుండా పోతుందని వారు అన్నారు. కేంద్రంలో లక్షల రూపాయలకు నీట్ పరీక్ష పత్రాలు లేకేజీ



చేసి 24లక్షల మంది జీవితాలతో ఎన్‌టీఏ ఏజెన్సీ చెలగాటం ఆడిందని దేశవ్యాప్త ఆందోళన జరిగి దేశ ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదని బిజెపి హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్న పరిస్థితి ఎప్పటికైనా నీట్ పేపర్ లీకేజికి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్‌కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులకు సమాధానం చెప్పాలన్నారు. నీట్ నిర్వాహణలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాంను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని కోచింగ్ సెంటర్లు కోరుచున్నట్లు నీట్ ఎగ్జాంను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని కోచింగ్ సెంటర్ల పేరుతో కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లీకేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల పేరుతో కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లీకేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాభోయే రోజులలో కార్పొరేట్ వ్యవస్థపై విద్యావస్థపై విద్యార్థి సంఘాలు దృష్టి పెట్టి దోపిడిని అరికట్టే క్రమంలో ఉద్యమాలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎస్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటస్వామి, బిక్షపతి, ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు మల్లన్న, పీడీఎస్‌యు డివిజన్ నాయకులు రాజేష్, ఉషాకిరణ్, అశిల్, శివ, ప్రశాంత్, రవి, అఖిల, పవిత్ర, పావని, శ్యామల, మహేందర్, కిరణ్, శ్యామల అనిల్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణను నిలిపివేసి సింగరేణి సంస్థకు అప్పగించాలి

*నర్సంపేట, జులై 10, ప్రభాతవార్త*



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటీకరించాలనే ఆలోచన విరమించుకొని తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాకును సింగరేణి సంస్థకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఏఐఎఫ్టియు(న్యూ) ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేయడం ద్వారా ఉత్పత్తి పెంచడం అనే పేరుతో బొగ్గు గనుల ప్రైవేటీకరణకు రంగం సిద్దం చేసిందని, 2020లో ప్రారంభించి ఇప్పటికీ 107 బొగ్గు గనుల బ్లాకులను 10 రౌంట్లుగా జరిగిన వేలం పాటలలో ప్రైవేటు రంగానికి కట్టబెట్టేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ పదవ రౌండ్‌లో బొగ్గు లభించే 8 రాష్ట్రాలలో 67 బాక్‌లకు వేలం పాటలకు ప్రకటన ఇచ్చిందన్నారు. వీటిలో తెలంగాణలోని శ్రావణపల్లి, తాడిచర్ల, సత్తుపల్లి, కోయగూడెం బొగ్గు గనుల బ్లాక్‌లను ప్రైవేటు శక్తులకు వేలంపాట ద్వారా ప్రైవేటు వ్యక్తులకు కట్టమెట్టేందుకు సిద్దపడుతుంది. ఇది గాని కార్మికుల మెడకు ఉరితాడు భిగించడమే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమా అశోక్, శివరాత్రి కుమార్, బోనగిరి రామ్మూర్తి, బోనగిరి సారయ్య, ఈర్ల అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు పరిశీలన

*దుగ్గొండి,జులై 10, ప్రభాతవార్త*



చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను తప్పకుండా వేయించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల కేంద్రం సబ్ సెంటర్‌ను బుధవారం వ్యాది నిరోధక టీకాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు సరైన సమయంలో టీకాలను వేయించాలన్నారు. ఈ టీకాలు వేయిస్తే దనుర్వాతం, క్షయవ్యాది, పోలియో, మెదడువాపు, పచ్చకామర్లు రావన్నారు. అమ్మతల్లి, నీళ్ల విరేచనాలు, శ్వాసకోశ వ్యాధులు దరిచేరవన్నారు. చిన్నపిల్లలకు టీకాలు వేయించాలన్నారు. సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. సీహెచ్‌వో సలోమి, ఏఎన్ఎం సరిత, ఆశాలు సునిత, సరిత పాల్గొన్నారు.

## మరో మారు మానవత్వాన్ని చాటుకున్న గీతాంజలి స్కూల్స్ చైర్మన్

*ఖానాపురం, జులై 10, ప్రభాతవార్త*



గీతాంజలీ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మరోసారి మానవ త్వాన్ని చాటుకున్నారు. పైసా ఉంటే చాలు తన వాళ్ల కూడా ఏమద్దు అనుకుంటున్న ఈ రోజుల్లో తన స్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల కష్టాన్ని తన కష్టంగా భావిస్తున్న వ్యక్తి వేములపల్లి సుబ్బారావు. కొన్ని రోజుల క్రితం మండల కేంద్రానికి చెందిన జనంసాక్షి విలేకరి మానెపల్లి శివ ఆర్థిక ఇబ్బందులతో మరణించిన విషయాన్ని తెలుసుకొని తన స్కూళ్లోనే చదువుతున్న ఆ పిల్లల చదువులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగిపోవద్దని పిల్లల చదువు పదో తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తానని తెలిపారు. శివ పిల్లలు అయిన ప్రవస్తి ఆదవ తరగతి, సాత్విక్ 5వ తరగతిలో చదువుతున్నారు. వీరికి పదో తరగతి వరకు ఉచిత విద్య అందిస్తానని తెలుపడంతో అక్కడున్న బందువులు, గ్రామస్తులు కండ్లు చెమ్మగిల్లాయి. ఈ రోజుల్లో కూడా ఇలాంటి వ్యక్తులు ఉంటారా అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఇంటి పెద్ద అయిన తండ్రి చనిపోతే కుటుంబ పరిస్థితులు ఎలా ఉంటాయో చెప్పాల్సిన అవసరం లేదు. ఆర్థిక ఇబ్బందులు వల్ల పిల్లల చదువులు ఆగిపోవద్దనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయాన్ని తీసుకుంటున్నామని సుబ్బారావు తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల కంటే తమ వద్దే ఎక్కువ సమయాన్ని గడుపుతారని అలాంటి పిల్లలకు కష్టం వస్తే అది నా కష్టం కాదా అని అన్నారు. ఇలాంటి వారికి ఆ దేవుడు అండదండలు కూడా ఉండాలని పలువురు కోరుతున్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్‌కు విద్యార్థి ప్రజా సంఘాల శుభాకాంక్షలు

*నర్సంపేట, జులై 10, ప్రభాతవార్త*



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుండి నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నర్సంపేట పట్టణానికి చెందిన పాలాయి శ్రీనివాస్ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళితరత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్, రాష్ట్ర ప్రజా సంఘాల ప్రతినిధి మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావేద్, ముస్లిం సంఘాల ప్రతినిధి సంబరాజు మల్లేషం, విద్యావంతుల వేదిక రాష్ట్ర కమిటీ. గుంటి వీరప్రకాష్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బొట్ల నరేష్, ఏపీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దిడ్డి ప్రార్థసారథి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట శ్రీకాంత్, కోమాండ్ల భాస్కర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కుమార్, రవి, అభిషేక్, రోహిత్, సందీప్, వినయ్, రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## లీకేజి పైప్‌లైన్ మరమ్మత్తులు ఎప్పుడో...?

### -నీటి కోసం దుగ్గొండి ప్రజలు ఇబ్బందులు

*దుగ్గొండి, జులై 10, ప్రభాతవార్త*



దుగ్గొండి మండల కేంద్రంలో గ్రామస్తులకు మంచినీటి పైప్‌లైన్ ద్వారా త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన పైప్‌లైన్ పగిలి పోవడంతో మరమ్మత్తులు చేయకపోవడంతో గ్రామపంచాయతి సిబ్బంది అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండల కేంద్ర ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన బస్టాండు సెంటర్‌లో గ్రామస్తులకు త్రాగునీరు అందించే పైప్‌లైన్ దెబ్బ తినడంతో గ్రామపంచాయతీ సిబ్బంది గోతులు తవ్వి మరమ్మత్తులు చేయకుండా వదిలి వేయడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత మూడు రోజులుగా సాగునీరు అందకపోవడంతో మరమ్మత్తులు మధ్యలో వదిలివేసిన పంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి బూరుగు రవీందర్ మాట్లాడుతూ మరమ్మత్తులు చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా పైప్‌లైన్‌ను మరమ్మత్తులు చేసి త్రాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకుడు కొలగాని రవి, కొలిపాక బిక్షపతి, అపరాదపు కుమారస్వామి, ఏర్రల్ల దయాకర్‌లు పాల్గొన్నారు.

## పశు సంపదను పెంపొందించుకోవాలి

*దుగ్గొండి, జులై 10, ప్రభాతవార్త*



గ్రామాల్లో రైతులు పశు సంపదను పెంపొందించు కోవాలని నర్సంపేట ఏడి డాక్టర్ బీఎన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుడ్డేల్లుగలపల్లి గ్రామంలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా పశువులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు ఎలాంటి వ్యాదులు సోకకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి రామ్మోహన్, బాలాజీ, శివ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌కు మోకుదెబ్బ ఆధ్వర్యంలో సన్మానం

*నర్సంపేట, జులై 10, ప్రభాతవార్త*

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్‌కు మోకుదెబ్బ ఆధ్వర్యంలో బుధవారం శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ నాయకులు అనంతుల రమేష్‌గౌడ్, గొడిశాల సదానందంగౌడ్, గంప రాజేశ్వర్‌గౌడ్, మాచర్ల ఐలుమల్లుగౌడ్, గోపగాని వెంకటేష్‌గౌడ్, రామగోని సుధాకర్‌గౌడ్, శీలం వీరన్నగౌడ్, బొడిగె మల్లేషంగౌడ్, ముంజాల రాజేందర్‌గౌడ్, జూలూరి హరిప్రసాద్‌గౌడ్, మర్ద గణేష్‌గౌడ్, మల్లికార్జున్‌గౌడ్, గంధసిరి సాంబారావుగౌడ్, ఊడ్గుల సునీల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రేపు జిల్లాస్థాయి పోస్టర్ మేకింగ్‌పోటీలు

*జనగామ టౌన్, జూలై 10 ప్రభాతవార్త :*

ఈనెల 12న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అన్ని మండలకేంద్రాల్లో విద్యాశాఖ మండల నోడల్ అధికారుల ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు మహిళల సాధికారత సమానత్వాన్ని సాధించడం, మెరుగైన ప్రపంచం కోసం జనాభా నియంత్రణ లేదా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం అనే అంశాలపై పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్స్ నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయస్థానంలో నిలిచిన విద్యార్థులు ఈ పోటీలో పాల్గొంటారని అన్నారు.అలాగే మండలస్థాయిలో ప్రథమ, ద్వితీయస్థానంలో నిలిచిన విద్యార్థులకు ఈనెల 12వ తేదీన జనగామలోని ఏకశిల బీఈడీ కాలేజీలో జిల్లాస్థాయి పోస్టర్ మేకింగ్ కాంపిటిషన్స్ నిర్వహిస్తామని, ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు ఉంటాయని డీఈవో తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు తగిన విధంగా అవగాహన పరిచి ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

## గ్రూప్-I మెయిన్స్‌కు ఉచిత శిక్షణ

*జనగామ టౌన్, జూలై 10 ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్తులకు మేయిన్స్ పరీక్ష కొరకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ తెలంగాణ డి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారని జనగామ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి బి.రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 19వ తేదీలోగా వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ శిక్షణ కేంద్రం తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్, లక్ష్మీకాలని, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ స్టడీ సర్కిల్ ఖమ్మం జిల్లాలో 75రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ సెంటర్‌కు 150మంది చొప్పున శిక్షణ ఇస్తున్నట్లు, కోచింగ్ వ్యవధిలో ప్రతీ అభ్యర్థికి నెలకు రూ.5వేలు చొప్పున స్టైఫండ్ (బుక్ ఫండ్ రవాణాతో సహా) మంజూరు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 040-24071178నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## నియామక ఉత్తర్వులు అందుకున్న డాక్టర్ అర్చన


*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 10 ప్రభాతవార్త :*



కేయూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నూతన పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలుగా విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ టి.అర్చనను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ అర్చన ప్రస్తుత పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలు కె.పద్మజ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. డాక్టర్ అర్చన 2010లో విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యులుగా ప్రవేశించారు. గతంలో విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల కొత్తగూడెం హాస్టల్‌లో సంయుక్త సంచాలకులుగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగ ఇన్‌చార్జిగా పనిచేశారు. అర్చన పర్యవేక్షణలో రెండు పరిశోధకులు, తమ పరిశోధనను కొనసాగిస్తున్నారు. 15కుపైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పత్రాలు సమర్పించారు. అర్చన ప్రస్తుతం విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల కొత్తగూడెంలో సంయుక్త సంచాలకులు పనిచేస్తున్నారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది పరిశోధకులు విద్యార్థులు అర్చనను అభినందించారు.

## సంస్కృత విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా డాక్టర్ కృష్ణయ్య

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 10 ప్రభాతవార్త :*



కేయూ సంస్కృత విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా హన్మకొండ కాకతీయ గవర్నమెంట్ కాలేజీ సంస్కృత విభాగ అధ్యాపకులు డాక్టర్ కృష్ణయ్యను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఆయన ఈ పదవిలో రెండుసంవత్సరాల కాలం కొనసాగుతారు. ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు వడ్డేపల్లి ప్రభుత్వ పింగిళి కళాశాల సంస్కృత అధ్యాపకురాలు రాజేశ్వరి నుంచి బాధ్యతలు స్వీకరిసానతరు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## కేయూ పాలకమండలి సభ్యులుగా బాధ్యతతో పనిచేస్తాను

**-డాక్టర్ చిర్ర రాజుగౌడ్**

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 10 ప్రభాతవార్త :*



కేయూ పాలకమండలి సభ్యునిగా సామాజిక సాంస్కృతిక విద్యాసేవలను తెలంగాణ ఉద్యమ పోరాట నేపథ్యాన్ని గుర్తించి తనను నియమించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన వరంగల్‌జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధికోసం ముందుచూపుతో యువకుడినైన తనను పాలకవర్గ సభ్యునిగా నియమించేలా కృషిచేసిన ఎమ్మెల్యే నాగరాజులకు ధన్యవాదాలు తెలిపారు. గత 20సంవత్సరాల నుంచి కేయూలో సంపూర్ణంగా సమస్యలు తెలిసిన వానిగా నేను పాలకమండలి సభ్యులుగా విశ్వవిదానయలయంలో అంతర్గతంగా పేరుకపోయిన అనేక సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తానని తెలిపారు. అలాగే ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపి విశ్వవిద్యాలయానికి నిధులు వచ్చేవిధంగా నిరంతరం కృషిచేస్తానని, కేయూలో 90శాతంపైగా విద్యార్థులు బడుగు బలహీనవర్గాలు, ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీలు చదువుతున్నారని, వీరిని మరింత విద్యాభివృద్ధికి కృషి చేసేవిధంగా విశ్వవిద్యాలయ అభివృద్ధి ప్రగతిబాటలో సాగేటట్లు పరిశోధన ప్రమాణాలను పెంపొందించే విధంగా నిధులను సమీకరించి అకాడమిక్స్ ను ఒక శాస్త్రీయ పద్ధతుల్లో నడిపించే పద్ధతులను పాలకమండలి అధ్యయనం చేసే దిశగా కృషి చేస్తుందని, కేయూలో ఏసామాజిక వర్గాల పిల్లలు అత్యధికంగా చదువుతున్నారో ఆ సామాజిక వర్గాల విద్యార్థులకు ప్రతినిధిగా ముఖ్యపాత్ర పోషించడానికి నిరంతరం కృషిచేస్తానన్నారు.

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**-ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

*రాయపర్తి, జూలై 10 ప్రభాతవార్త :*

పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు అందిస్తున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని వారి సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. రాయపర్తి మండలకేంద్రంలోని రైతు వేదికలో శతాబ్ధి కాలంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలు చెందిన వికలాంగులకు బ్యాటరీ వాహనాలను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి హాజరై ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు, మహిళలు బోనాలు, సాంస్కృతిక నృత్యాలతో, కళాకారుడులు డోలువాయిద్యాలతో యూత్‌నాయకులు బైక్‌ర్యాలీ ద్వారా స్వాగతం పలికారు. ఈసందర్భంగా వికలాంగులతో కలిసి మాట్లాడి వారి ఆరోగ్యసమస్యలు, జీవన స్థితిగతులను అడిగి తెలుసుకుని ప్రభుత్వం ద్వారా అన్నివిధాల ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ గద దశాబ్ధ కాలం నుంచి అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్న ఎస్ఆర్ఆర్ సామాజిక సేవా సంస్థకు ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సేవాధృక్పథం ఉన్న ఈ ఫౌండేషన్‌ను ఆదర్శంగా తీసుకొని ఇంకా దాతలు ముందుకు వచ్చి ప్రజలకు తోచిన విధంగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. మానవసేవే మాధవసేవ అన్న మాటకు ప్రతిరూపకంగా ఈసంస్థ నిలిచిందని కొనియాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల ముఖ్యనాయకులు, యూత్‌నాయకులు, మహిళ నాయకులు, సోషల్‌మీడియా నాయకులు, సంస్థ బాధితులు తదితరులు పాల్గొన్నారు.



## జయశంకర్ వార్త



**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ**

## ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవ వేడుకలు

*భూపాలపల్లి రూరల్, జూలై 10, ప్రభాతవార్త*



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ది కాకతీయఖని కోల్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంప నర్సింహారెడ్డి, గారపాటి చందు ముఖ్య అతిథులుగా పాల్గొని కేకు కట్ చేసి అసోసియేషన్ సభ్యులక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా అసోసియేషన్ అధ్యక్షులు మల్లోజు సతీస్ మాట్లాడుతూ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని తోటి ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ మిత్రుల సహకారంతో విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తూ తోటి వర్కర్స్ కష్ట సుఖాలలో పాలు పంచుకోవడమే అసోసియేషన్ యొక్క లక్ష్యమని ఈ సందర్బంగా అధ్యక్షులు సతీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాడీ సభ్యులు,ట్రాన్స్‌పోర్ట్ వర్కర్లు భరత్, సంతోష్, ఉమేష్, అక్రమ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## విధుల పల్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్స్ పై చర్యలు తీసుకోవాలి

**సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్**

*టేకుమట్ల జూలై 10, ప్రభాతవార్త*

జయశంకర్ జిల్లాలోని టేకుమట్ల, చిట్యాల రేగొండ మొగుళ్ళపల్లి మండలాలలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పశు వైద్య అధికారులపై చర్యలు తీసుకోవాలని. సిపిఐ ఎంఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేపల్లి మల్లేష్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. గ్రామంలో ఉన్నటువంటి పశువులకు నట్టల మందు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వానకాలం సీజన్లో గోర్లకు మేకలకు సొల్లు రోగం కుంటూడు చీమిడి దగ్గ ఇలాంటి సింటమ్స్ వస్తాయి. వీటికి సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేస్తా ఉంది ప్రభుత్వం కానీ డాక్టర్స్ మాత్రం ఎక్కడ కూడా పంపిణీ చేసిన దాఖలు కానరావడం లేదు. ఎద్దులకు ఆవులకు బర్రెలకు పాము కుట్టిన తేలు కరిచిన మందు పంపిణీ చేయాలి కానీ ఏ మండలంలో కూడా అలా జరగడం లేదు. గొర్రెలు మేకలు బర్రెలు ఎద్దులు ఉన్నవాళ్లు పశువుల హాస్పిటల్‌కి పోతే మందులు ఇవ్వకుండా ఈ మందులు పలని షాపులో దొరకుతాయి అని చెప్పేసి రాసిసునన్నారు కొన్ని మెడికల్ స్టోర్స్‌కు మీలా కాతయ్ ఆ మెడికల్ స్టోర్‌కి మందులు రాస్తున్నారు. మెడికల్ సోర్ట్‌కి మందులు రాస్తున్నారు. మెడికల్ స్టోర్ వాళ్ళు తమ ఇష్టం వచ్చిన రేటుకు అమ్ముకుంటున్నారు కానీ జిల్లా ఉన్నతాధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోవడం లేదు డాక్టర్స్ మాత్రం బల్లులు పెట్టుకొని పండు రిలీజ్ చేసుకుంటున్నారు. ఫ్రీగా ఇవ్వాల్సిన మందులు అమ్ముకుంటున్న నిమ్మకు నీరతనట్లు వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సాదా శ్రీనివాసు, సంగి రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మీటింగ్‌లో జేబు దొంగతనాలు..!?

*భూపాలపల్లి రూరల్, జూలై 10, ప్రభాతవార్త*

భూపాలపల్లి జిల్లా కేంద్రం మంజూనగర్ ఏఎస్ఆర్ గార్డెన్లో బుధవారం నిర్వహించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సభకు వందలాది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ క్రమంలోనే జేబు దొంగలు మధ్యాహ్నం భోజనాలు చేసే సమయంలో తమ చేతివాటం ప్రదర్శించారు. మీటింగ్ ముగిశాక దొంగతనానికి గురైన వారు తెరుకున్నారు. చేసేది. ఏమీ లేక స్థానిక పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*గార్ల, జులై10 ప్రభాతవార్త:*



సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకురాలు చింత మౌనిక డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు ఆద్వర్యంలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దుచేయాలన్నారు. సుప్రింకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు 26వేల రూపాయల వేతనం అమలు చేసి ఉద్యోగభద్రత కల్పించాలని, స్కీం వర్కర్లలను ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి జిల్లా నాయకురాలు నీలాదేవి, పిఎన్ఎం జిల్లా నాయకులు నాగేంద్రపవన్ కుమార్, మహిళా సంఘం నాయకురాలు మల్లెల నాగమణి, తాళ్లపల్లి రమా, అనిత, వీరలక్ష్మి, భద్రమ్మ, భారతి, కోటమ్మ, సైదులు, మాదారు, రమేష్, ప్రవీణ్, గ్రామపంచాయితీ కార్మికులు. హమాలి కార్మికులు, పంచాయితీ కార్మికులు, ఐకెపి వివోఏలు, తదితరులున్నారు.

## పలుమార్లు చెప్పినా పట్టింపు లేదు

*బయ్యారం,జూలై10,ప్రభాతవార్త*



పలుమార్లు సిబ్బందికి సమస్యను విన్నవించినా పట్టించుకునే నాధుడే లేరని బయ్యారం మార్కెట్ యార్డు నందు ఉన్న వాటర్ ట్యాంక్ సమీపంలోని రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. గత 20రోజులుగా ట్యాంక్ నిండి రాత్రిళ్లు నుండి తెల్లవారు వరకు నిరంతరాయంగా పొంగిపొర్లుతుంది. ప్రక్కన ఉన్న రైతులు తమ పొలాలలో వడ్లు చల్లుకోవడం, నారు పోసుకోవడం చేసుకున్నారు. రోజు ట్యాంక్ వాటర్ రావడం వలన చల్లిన వడ్లు, నారుమళ్లు మునిగిపోతున్నాయన్నారు. తాము ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి వేసిన పంటలు నిర్ధాక్షిణంగా సిబ్బంది నిర్లక్ష్యం వలన మురిగి పోతున్నాయని ఇప్పటికే చాలా నష్టం జరిగిందని అక్కడి రైతులు తమ బాధని తెలియజేస్తున్నారు. ఈ విషయం గురించి సంబందిత సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా వారి నిర్లక్ష్య ధోరణి మారడంలేదని సబందిత అధికారులు ఈ విషయం పై తగు చర్యలు తీసుకొని తమ పంటపొలాలకు ట్యాంక్‌వాటర్ రాకుండా నిలువరించాలని కోరారు.

## విదేశి విద్యాపథకం ఉపకార వేతనాలకై ధరఖాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్,జూలై10,ప్రభాతవార్త*

విదేశి విద్యాపథకం ఉపకార వేతనాలకై ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్పసంఖ్యాక వర్గాల వారు విదేశాలలో పై చదువుల నిమిత్తం సి.ఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, సౌత్‌కొరియా దేశాలలో చదివే అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. 1జనవరి2024 నుండి జూలై 31 మధ్యలో అడ్మిషన్ తీసుకున్న వారు అర్హులన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5లక్షల లోపు ఉండాలని, ఈ పథకానికి ఎంపికైన వారికి స్కాలర్‌షిప్ కింద రూ.20లక్షలు రెండు విడుతల్లో చెల్లించడం జరుగుతుందని, విమాన ప్రయాణ చార్జీలు రూ.60వేలకు మించకుండా చెల్లించడం జరుగుతుందన్నారు. అర్హులైన ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 7 సాయంత్రం 5గంటల లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు సమర్పించి మూడు సెట్ల జిరాక్స్ పత్రాలను జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు 7396691373, 9885983942 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ప్రజాపాలన ధరఖాస్తులో తప్పిదాలను సవరించాలి

*గార్ల, జులై10 ప్రభాతవార్త:*



గతమూడు నెలల క్రితం ప్రజాపాలన ధరఖాస్తులలో జరిగిన తప్పిదాలకు సవరణకు అవకాశం ఇచ్చి సవరించాలని భారతీయ జనతాపార్టి జిల్లా అద్యక్షులు యలమంచలి వెంకటేశ్వర్లు అధికారులను కోరారు. బుధవారం జిల్లా మహిళా మోర్చ అద్యక్షురాలు గుండెబోయిన నాగమణి, నాయకులతో కలిసి మండల సమస్యలపై ఎంపిఓను కలిసి వివరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ కాంగ్రేస్ ప్రభుత్వం గతమూడు నెలల క్రితం ప్రజాపాలనలో ప్రభుత్వం ప్రకటించిన పథకాలు ఉచితవిద్యుత్, పెన్షన్, గ్యాస్, రేషన్‌కార్డు, ఇంధిరమ్మ ఇళ్ళు, రైతుబరోసా వంటి వాటికి చేసుకున్న ధరఖాస్తుల వివరాల నమోదు కార్యక్రమాన్ని ప్రవేటు సంస్థలకు ఇవ్వడం వలన లబ్దిదారుల నమోదు వివరాలు తప్పుల తడకలుగా నమోదు చేయడం జరిగిందని, దీనివలన లబ్దిదారులకు ఉచితవిద్యుత్, గ్యాస్‌సబ్సిడీ పొందక ఏంచేయాలో తెలియక నానా అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఈవిషయమై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళాలని ఎంపిఓను కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అద్యక్షురాలు గుండెబోయిన నాగమణి, మండల అద్యక్షులు జంపాలశ్రీను, జనరల్ సెక్రటరీ దేవా, అజ్మీరరాము, తదితరులున్నారు.

## పెద్దచెరువు కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

*గార్ల, జులై10 ప్రభాతవార్త:*



గార్లపెద్ద చెరువు కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అద్యక్షులు యలమంచలి వెంకటేశ్వర్లు అధికారులను కోరారు. బుధవారం జిల్లా మహిళా మోర్చా అద్యక్షురాలు గుండెబోయిన నాగమణి, మండల నాయకులతో కలిసి తహశీల్దార్ కార్యాలయంలో తహశాల్దార్ రవీందర్‌ను కలిసి కోరడం జరిగింది. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు మండల రైతాంగానికి తలమానికమైన గార్లపెద్ద చెరువు గతకొంత కాలంగా కబ్జాకు గురిఅవుతన్నా అధికారులు పట్టించుకోవడం లేదని, సమగ్రసర్వేలు జరిపి కబ్జాదారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా మహిళా మోక్చా అద్యక్షురాలు గుండెబోయిన నాగమణి, మండల అద్యక్షులు జంపాల శ్రీను, జనరల్ సెక్రటరీ దేవా, అజ్మీర రాము, తదితరులున్నారు.

## లక్ష విరాళం అందించిన కొత్తపల్లి సతీష్

*బచ్చన్నపేట, జూలై 10 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా ఉద్యమ స్ఫూర్తి స్థూపం కోసం లక్షరూపాయల విరాళంను కొత్తపల్లి సతీష్ అందచేశారు. జనగామ జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేస్తున్న జనగామ జిల్లా ఉద్యమ స్ఫూర్తి స్థూపం బతుకమ్మ కుంటలో ఏర్పాటుకు జనగామ జిల్లా ఐక్య కార్యాచరణ కమిటీ, తెలంగాణ జయశంకర్ సేవాసమితి కమిటీ చైర్మన్ కొత్తపల్లి సతీష్‌ను బచ్చన్నపేట మండలకేంద్రంలో సంప్రదించగా లక్ష రూపాయలు విరాళంగా అందచేశారు. అనంతరం జనగామ జిల్లా ఉద్యమ స్ఫూర్తి పోస్టర్‌ను సతీష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ఎంతోమంది ప్రజలకు సేవచేయడానికి వెనుకాడని వ్యక్తి సతీష్ అన్నారు. సామాజిక సేవ చేయడంలో ముందుండే సతీష్‌ను అడగంగానే లక్ష రూపాయలు విరాళం అందించడం గొప్ప విషయమని తెలియచేశారు. కార్యక్రమంలో మంగళపల్లి రాజు, కౌశిక్, అజయ్, నీల రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## బెల్లయ్య నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపిన రవినాయక్

*మహబూబాబాద్,జూలై10,ప్రభాతవార్త*



రాష్ట్ర ట్రైబల్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా బెల్లయ్య నాయక్ నియమితులై ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో బుధవారం మహబూబాబాద్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బోడ రవినాయక్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## క్రమశిక్షణ మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై10,ప్రభాతవార్త*



క్రమశిక్షణ మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని మహబూబాబాద్ సబ్‌జైల్ జైలర్ మల్లెల శ్రీనివాసరావు అన్నారు. జైల్లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ వార్డర్ మాలోతు వెంకన్న అసిస్టెంట్ డిప్యూటి జైలర్‌గా పదోన్నతి సాదించి బదిలీపై వెళ్తున్న సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో వారు మాట్లాడుతూ వృత్తిపట్ల అంకితభావంతో, సేవానిరతి కలిగి పదోన్నతి సాదించడం గొప్ప విషయమన్నారు. విధులు నిర్వహిస్తున్న సందర్భంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఉద్యోగ ధర్మాన్ని తప్పకూడదన్నారు. సమయపాలన ఉత్తమ ఉద్యోగ బాధ్యతకు మొదటి మెట్టు అన్నారు. భాద్యతతో కూడిన మాలోతు వెంకన్న ఉద్యోగ సేవలు అందరికి స్ఫూర్తిదాయకం అన్నారు. అనంతరం వారిని జైలు అధికారులు జ్ఞాపిక అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు శంతన్ రామరాజు, డిప్యూటి జైలర్ పట్టెం బిక్షపతి, సదా నిరంజన్, ఇఫ్తికర్ మహ్మద్, జితేంద్రప్రసాద్, రాజు, ప్రభాకర్‌రెడ్డి, వెంకన్న, చాంద్‌పాషా, బోడ వెంకన్న, సిరిప్రసాద్, కుమారస్వామి, మురళి, దుదియా, అనిత, లక్ష్మణ్, రాజేంద్రప్రసాద్, మెరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై10,ప్రభాతవార్త*

కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్‌డేలో భాగంగా బుధవారం సమస్యల పరిష్కారానికై తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి, ఆశా, మిడే మిల్స్ కార్మికులకు కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించాలన్నారు. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికచట్టాలను తక్షణమే రద్దు చేయాలన్నారు. అంగన్వాడి, ఆయాలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందజేయాలన్నారు. అనంతరం సంబందిత సమస్యలపై సూపరింటెండెంట్‌కి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి స్నేహబిందు, నాయకులు సుధాకర్, విక్రమ్, దుర్గారావు, కోటేశ్వరరావు, బాలు, లచ్చు, అమాలి, వెంకన్న, సేవ్య, రవి, సుధాకర్, ఆండాలు, రవి, రాజేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## కనీస వేతన చట్టం అమలు చేయాలి : సిఐటియు

నెల్లికుదురు, జూలై 10, (ప్రభాతవార్త)

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని,కార్మికులకు కనీస వేతనచట్టం అమలు చేయాలని సిఐటియు మండల క్యాదర్శి ఇసంపెల్లి సైదులు డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్‌కు అందచేశారు.ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఆయన మాట్లాడుతూ.....కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయన్నారు. ఓట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి,కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి జిఓ నెం 51ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ మండల అధ్యక్ష,కార్యదర్శులు సరస్వతి,వీరలక్ష్మి జిపి సిబ్బంది మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎల్లయ్య, మారబోయిన శ్రీనివాసన,పాషా,ఎచ్ మధు, నర్సయ్య,ఐకెపి విఓఏలు హనుమంతు, రాధిక, కవిత,మంజుల తదితరులు పాల్గొన్నారు.




## డిఎస్సి వాయిదా వేయాలి

దంతాలపల్లి, జూలై 10, (ప్రభాతవార్త)



డిఎస్సి పరీక్ష తేదిని మరోమూడు నెలలు వాయిదా వేయాలని హైద్రాబాద్‌లో నిరుద్యోగులు ఓయూలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న యువతపై పోలీసులు దౌర్జన్యం చేయడం సిగ్గుచేటని విద్యార్థి నిరుద్యోగ జేఏసి జిల్లా అధ్యక్షులు పంతం విజయేందర్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...హక్కుల కోసం పోరాడుతున్న యువతను భయందోళనకు గురిచేసే సంస్కృతి రేవంత్ ప్రభుత్వంలో మొదలైందన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం యువతపై చేస్తున్న దౌర్జన్యానికి మూల్యం చెల్లించక తప్పదన్నారు.ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డిఎస్సిని మూడు నెలలు వాయిదా వేసి 25వేలకు పోస్టులను పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశాల శ్యామ్, వెంకన్న,శ్రీను,రాజేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలి

దంతాలపల్లి, జూలై 10, (ప్రభాతవార్త)



ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ,కనీస వేతన చట్టాన్ని ప్రభుత్వం అమలు చేసి రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ అన్నారు.ఈ మేరకు సిఐటియు నాయకురాలు బూర లక్ష్మీతో కలిసి తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి,పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే అందచేయాలని,జిఓ నెంబర్ 5ను సవరించి మల్టీపర్పస్ విదానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుగులోతు రాధ, వాంకుడోత్ సునిత,జాటోతు జ్యోతి, సీనమ్మ, మంజుల, శ్రీలత, కళావతి,సునిత,విజయ,ఎల్లమ్మ,రాములు తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ పరిస్థితులలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

నెక్కొండ, జూలై 10, (ప్రభాతవార్త)

ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను జిల్లా వ్యవసాయ అధికారి డా.ఉష రైతులకు వివరించారు. బుధవారం నెక్కొండ మండలంలోని పత్తిపాకతండా, లావుడ్యతండా గ్రామాలలో పంటల నమోదుని తనిఖీ చేసి అనంతరం పంటలపై జాగ్రత్తలను వివరించారు. వరి, మొక్కజొన్న, మిరప, పత్తి పంటల్లో వివిధ తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలు, మందుల వాడకంపై ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, రైతులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డులు మంజూరిలో జాప్యం తగదు

చెన్నారావుపేట, జూలై 10, (ప్రభాతవార్త)



నూతన రేషన్ కార్డలను మంజూరు చేయడం ప్రభుత్వం జాప్యం చేయడం తగదని బిజెపి జిల్లా నాయకులు నూకల కృష్ణయాదవ్ అన్నారు. బుదవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోవడంతో ఆ పార్టీని ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా కూడా రేషన్ కార్డుల ఊసేత్తక పోవడంతో అర్హులైన వాల్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం పేదల పక్షాన నిలిచి అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు త్వరగా మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## జల్లిలో ఘనంగా మడేలయ్య వేడుకలు

చెన్నారావుపేట, జూలై 10, (ప్రభాతవార్త)



మండలంలోని ఝల్లీ గ్రామంలో రజకుల ఆరాధ్య దైవం మడేలయ్య వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. తమ కులదైవం మడేలయ్యకు రజకులు ఆచార సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సమీపంలోని ఆలయాల వద్ద మహిళలు బోనాలతో తరలివెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలు పిల్ల పాపలతో చల్లంగా ఉండాలంటూ వారు భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్రంలోని రజకులు అందరు అన్ని గ్రామాల్లో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద మనుషులు చాగంటి రాజు, సంగెం రామచంద్రు, సీహెచ్ లక్ష్మీనర్సు, సంగెం చంద్రయ్య,కొమ్మాలు, అశోక్,సుధాకర్, సీహెచ్ శివకోటి వెంకన్న, అవోక్, సీమెచ్ లక్ష్మయ్య, సుమన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంనాయక్ ప్రథమ వర్ధంతి వేడుకలు

చెన్నారావుపేట,జూలై 10, (ప్రభాతవార్త)

మండలంలోని శంకరంతండా గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు భూక్య లింగం నాయక్ ప్రథమ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా జయిగాయి. గత ఏడాది లింగం నాయక్ అకస్మాత్తుగా మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు అతని ప్రథమ వర్ధంతి సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి బానోతు పత్తినాయక్, మాజీ ఎంపిపి జక్కా అశోక్, బాల్నె వెంకన్న, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య భాను, తదితరులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అలాగే ఈ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, గ్రామ మాజీ సర్పంచ్ భద్రు, నాయకులు లింగం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి ఆయనతో పాటు ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## భౌతికకాయానికి నివాళ్ళు : ఎమ్మెల్యే

చిన్నగూడూరు,జూలై 10,(ప్రభాతవార్త)



మండలంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన గంగరబోయిన భద్రమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తుదిశ్వాస విడిచింది.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆయన వెంట గుగులోతు యాకన్న,రొయ్యల నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

## కమిషనరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

నెల్లికుదురు, జూలై 10, (ప్రభాతవార్త)




నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే కమిషనరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు.ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని మేచరాజుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఛలో హైద్రాబాద్ కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులకు 1తారీఖున జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పడం కాదని,గ్రామపంచాయతీ సిబ్బందికి ఎందుకు 1న జీతాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.రాష్ట్రప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పంచాయతీ కార్మికులు వేతనాలు నెలనెల ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బిళ్ళకంటి సూర్యం,జక్కుల యాకయ్య, సాయిలు, యాదగిరి, ముత్తయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో చెత్తచెదారం పేరుకుపోతుంది

చెన్నారావుపేట, జూలై 10, (ప్రభాతవార్త)

గ్రామాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారుతున్నాయని యంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ఎంసిపిఐయు ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రం స్థానిక ఎంపిడిఓ దయాకర్‌కు బుదవారం అందించారు. అనంతరం ఎంసిపిఐయు మండల కార్యదర్శి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమై గ్రామాలలో చాలా చోట్ల చెత్తాచెదారం నిండుకొని ఉన్నాయని సరైన డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటి ద్వారా ప్రజలకు జ్వరాలు, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు సంభవిస్తున్నాయని అన్నారు. కొన్ని గ్రామాల్లో వీధిలైట్లు లేక సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ దోమల మందు పిచికారి చేయించాలని ప్రజలకు ఎలాంటి వ్యాధులు సంభవించకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, సాంబయ్య, అచ్చానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్లైట్ టికెట్స్ ఇప్పిస్తానని చెప్పి మోసం చేస్తున్న వ్యక్తి అరెస్టు

*వరంగల్ క్రైమ్, జూలై 10, ప్రభాత వార్త :*




పలు కన్సల్టెన్సీలకు తెలుపుతూ ఫ్లైట్ టికెట్స్ బుక్ చేసి డబ్బులు తీసుకొని తర్వాత వాటిని క్యాన్సిల్ చేసుకొని అట్టి డబ్బులు రిఫండ్ చేసుకునే మోసగాడిని హనుమకొండ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ సతీష్ వివరాలు వెల్లడించారు. విజయవాడ ఎన్టీఆర్ జిల్లా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మూడు సాయి తేజ (30) తండ్రి గంగాధర్, విజయవాడ ఎన్టీఆర్ జిల్లా చెందిన వ్యక్తి బిటెక్ ఎరోనాటికల్ ఇంజనీరింగ్ మధ్యలోనే ముగింపు పలికి చెన్నైలోని ఎయిర్పోర్ట్లో క్యాబిన్ క్రూలో వర్క్ చేసి ఆ తర్వాత అందులో పనిచేసే వారితో పరిచయాలు పెంచుకున్నారు. ఎయిర్పోర్టులో పని వారికి ఫ్లైట్ టికెట్స్ లో 20% రాయితీ ఉంటుందని గ్రహించి ఇట్టి వివరాలు సేకరించి జస్ట్ డయల్ వెబ్సైట్లో పలు కన్సల్టెన్సీల నెంబర్లు తెలుసుకొని వారికి ఫోన్ చేసి నేను బయట టికెట్ ధర కంటే తక్కువ రేటులో ఫ్లైట్ టికెట్స్ బుక్ చేసి ఇస్తానని వాళ్లతో ఒప్పందం కుదుర్చుకొని కన్సల్టెన్సీల ద్వారా ఫ్లైట్ టికెట్స్ ఆర్డర్ తీసుకొని వారి దగ్గర నుండి డబ్బులు తీసుకొని ఫ్లైట్ టికెట్స్ బుక్ చేసి ఆతర్వాత కన్సల్టెన్సీ వాళ్లకు ప్రయాణికులకు తెలవకుండా వెంటనే రద్దు చేసి రిఫండ్ వేరే వ్యక్తి అకౌంట్లోకి పంపి వచ్చిన డబ్బుతో జల్సాలకు అలవాటు పడ్డ సాయి తేజను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. ఇతనిపై సుబేదారిలో మరియు సూర్యరావుపేట ఎన్టీఆర్ కృష్ణ జిల్లా నందు పలు కేసులు నమోదు అయ్యాని హనుమకొండ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## హత్య కేసులో నిందితులు అరెస్టు

*నర్సంపేట, జూలై 10, ప్రభాతవార్త*

ఓ వ్యక్తిని అరెస్టు చేసిన ఘటనలో పట్టణానికి చెందిన నలుగురు నిందితులను బుధవారం అరెస్టు చేసినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో గత ఆదివారం షేక్ రహీమ్ అనే వ్యక్తి అనుమానస్పదంగా బావిలో పడి మృతిచెందాడు. మృతుని కుమారుడు రషీద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. బుధవారం రోజు నర్సంపేట నుండి ఖానాపురం వెళ్లే దారిలో పాత బ్రిడ్జి వద్ద హంతకులు దిగి ఉన్నారనే సమాచారం మేరకు అక్కడికి వెళ్లి నిందితులను పట్టుకున్నామన్నారు. వీరిలో దారంగుల ప్రవీణ్, బొంత రాజు, తాడెం పవన్, తాడెం శివకుమార్లు ఉన్నారు. ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉండే వీరు దారంగుల ప్రవీణ్ ఒక దొంగతనం కేసులో నిందితులుగా ఉన్నాడన్నారు. ప్రవీణ్ తాగుడుకు బానిసై తన ఇంటి పక్కనే ఉన్న రహీం ఒకరే ఇంట్లో ఉన్నది చూసి దొంగతనం చేయాలని నిర్ణయించుకొని తన స్నేహితులతో కలిసి రాత్రి సమయంలో రహీం ఇంటికి వెళ్లి తలుపులు తెరిచి అతడి ముకంపై పిడిగుద్దులు గుద్ది గొంతు నలిమి చంపి బావిలో పడేశారు. ఇంట్లో కిరాణం షాపులో ఉన్న బీరు బాటిల్లు, మద్యం బాటిల్లు సిగరేట్ బాక్సులు రూపాయలు వెయ్యి నగదు ఎత్తుకెళ్లారని తెలిపారు. నిందితుల వద్ద నుంచి రెండు మోటర్ సైకిళ్లు నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచాలి

**-ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొంకూరి రాజు**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

ఎల్కతుర్తి మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పట్ల వారితో మాట్లాడి దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్న పారిశుద్ధ కార్మికులు అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్లకు ఉద్యోగ భద్రత కల్పించి వారికి వేతనాలు పెంచాలని ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొంకూరి రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలోని పారిశుద్ధ్య కార్మికులు నిత్యం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ తమ సేవలు అందిస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. చాలీ చాలని జీతాలతో కార్మికుల కుటుంబాల పోషణ ఇబ్బందిగా మారిందనీ, నిత్యవసర ధరలకు అనుగుణంగా వారికి వేతనాలను పెంచాలన్నారు. వారితోపాటు అంగన్వాడీ



ఆశా వర్కర్లు పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్లను పర్మినెంట్ చేసి ఉద్యోగ కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొంకూరి రాజు పత్రికతో వివరించారు.

# పోచమ్మ మైదాన్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

*పోచమ్మ మైదాన్, జూలై 10, ప్రభాతవార్త*

వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎసిపి సత్యనారాయణ సూచనల మేరకు వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్‌లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారితో పాటు ఆర్సీ లైసెన్సు, డ్రైవింగ్ లైసెన్సు వాహనానికి సంబంధించిన పత్రాలు లేని వారికి ఫైన్ విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాన్ని నడపడం చట్టరీత్యా నేరమని ఎన్ని సార్లు కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికీ కొంతమందిలో మార్పు రాకపోవడం బాధాకరమని అన్నారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కిసాన్ మోర్చా రాష్ట్ర పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో కలెక్టరేట్ వద్ద రైతు సత్యాగ్రహం కార్యక్రమాన్ని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు చందుపట్ల వెంకటేశ్వరరావు, దళిత మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చంద్రశేఖర్, బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

*గూడూరు, జూలై 10, ప్రభాతవార్త*

గూడూరు-అయోధ్యాపురం మార్గమధ్యంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. గాయపడిన వారిలో ఒకరు విద్యుత్ ఉద్యోగి కాగా మరొక యువకుడు ఉన్నాడు. గూడూరు నుండి అయోధ్యాపురం రోడ్డుపై ఎస్సార్ పెట్రోల్‌బంక్ వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొట్టిన సంఘటనలో అయోధ్యాపురం విద్యుత్ సెక్షన్‌లో జెఎల్ఎంగా పని చేస్తున్న బొల్లెపల్లి గ్రామానికి చెందిన రాంచంద్రు (నాగు), మూడు గుడిశెలతండా వాసిగా చెపతున్న మరో యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. వీరిద్దరిని వెంటనే గూడూరు సిహెచ్‌సికి తరలించగా అక్కడ ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం వారిని వారి వారి కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కొరకు హన్మకొండకు తరలించినట్లు తెలిసింది. ఈ ప్రమాదంలో విద్యుత్ ఉద్యోగికి ఒక వైపు భుజం వద్ద ఫ్రాక్చర్ అయిందని, యువకుడి తలకు గాయాలయ్యాయని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

## గంజాయిని పట్టుకున్న పోలీసులు

**-పోలీసుల ఆదీనంలో గంజాయి రవాణాదారులు**

*మహబూబాబాద్,జూలై10,ప్రభాతవార్త*

మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం సమీపంలోని ఎఫ్‌సిఐ గోదాం వద్ద పోలీసులు తనిఖీలు చేస్తున్న క్రమంలో బుధవారం భద్రాచలం నుండి మహబూబాబాద్ వైపుగా వస్తున్న కారును ఆపి తనిఖీలు చేయగా అందులో గంజాయి పాకెట్లు ఉండడంతో కారుతో పాటు గంజాయిని స్వాదీనం చేసుకొని గంజాయి రవాణాకు పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గంజాయి సుమారుగా 40 నుండి 50కేజీల వరకు ఉండోచ్చని అది మహరాష్ట్రకు చెందిన కారుగా సమాచారం.

## గడ్డి మందు సేవించి యువకుడి ఆత్మహత్య

*భూపాలపల్లి రూరల్, జూలై 10, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలంలోని గుర్రంపేట గ్రామానికి చెందిన కుర్ర రాజకుమార్ అనే యువకుడు గడ్డిమందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం సాయంత్రం 6 గంటల సమయంలో గడ్డి మందు సేవించి న ఆయన్ను గమనించిన కుటుంబ సభ్యులు భూపాలపల్లి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించి బుధవారం ఉదయం 9 గంటలకు మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. ఈ మేరకు మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం వెంకటాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## హెడ్ కుక్ అసిస్టెంట్ కుక్‌లకు దరఖాస్తు చేసుకోండి

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయంలో హెడ్ కుక్ అసిస్టెంట్ కుక్‌లకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తహసిల్దార్ జగత్ సింగ్ ఎంఈవో ఈసారి రవీందర్ తెలిపారు. వారు మాట్లాడుతూ.. కస్తూర్బా పాఠశాలలో రెండు పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని అభ్యర్థులు కాంట్రాక్టు పద్దతుల ప్రకారం భర్తీ చేయుటకు మండల పరిధిలోని ఆసక్తి గల మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు. బుధవారం నాలుగు గంటల వరకు దరఖాస్తులను సమర్పించుకోవాలని అన్నారు. జత చేయవలసినవి దరఖాస్తు ఫారంతో పాటు బయోడేటాతో పాటు హెడ్ కుక్కకు పదవ తరగతి పాస్ అసిస్టెంట్ కుక్కు ఏడవ తరగతి వయస్సు 18 నుండి 45 సంవత్సరాలు లోపు ఉన్నావారు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. నెలకు 9750 నెలసరి జీతం ఉంటుందని కాంట్రాక్ట్ పద్దతిలో కాలపరిమితి 11 నెలలు ఉంటుందని వారు తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.

# రైతుకు భరోసానిచ్చేనా రైతు సదస్సులు...?

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కొంత సఫలం అయినప్పటికి విఫలమయ్యారన్న విమర్శలు సైతం ప్రజల్లో వెల్లువెత్తుతున్న నేపథ్యంలో రైతు సదస్సులు నిర్వహించాలని ఇటీవలనే సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా అన్నదాతలకు రైతుబంధు, పంట సహాయం, ఏకకాలంలో రుణమాఫీ ఆలస్యం అవుతుండటంతో నాటికి 70 శాతం పైగా ఉన్న రైతుల్లో కొంత వ్యతిరేకత వస్తున్నట్లు గ్రహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పంట సహాయం ఎన్నిక ఎకరాలకు ఇవ్వాలనే దానిపై రైతు సదస్సులు నిర్వహించి అభిప్రాయాలను సేకరించాలని మంత్రులతో కమిటీ వేసి జిల్లాల వారిగా సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో మొదటగా ఖమ్మం నుండి రైతు సదస్సులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఖమ్మంలో డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మరో మంత్రి తుమ్మల మొదటగా రైతు సదస్సులను ప్రారంభించారు. జిల్లాల వారిగా ఇంచార్జి మంత్రులు ఎమ్మెల్యేలు, పది రోజుల పాటు గ్రామ, మండల నియోజకవర్గాల వారిగా రైతు సదస్సులు నిర్వహించి రైతుల నుండి అభిప్రాయాలను సేకరించి ఎవరెవరు రైతుబంధుకు అర్హులు ఎన్నిక ఎకరాల వరకు రైతుబంధు ఇవ్వాలి అనే అంశాలపై ఒక నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేసిన అనంతరం రైతుబంధు నిధులు విడుదల చేస్తారనే ప్రచారం రైతాంగంలో ప్రస్తుతం జరుగుతుంది. ముఖ్యంగా గత ప్రభుత్వంలో వందల ఎకరాలకు ఉన్న సాగు చేయని భూ యజమానులకు సైతం అసైన్డ్ భూములకు సైతం సేద్యం చేయని వేల ఎకరాల్లో ఉన్న గుట్టల భూములకు సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వందల ఎకరాలకు సైతం అట్టి యజమానులు రైతు బంధు లబ్ధిపొందారని సైద్యం చేయని, సేద్యానికి నోచుకొని పంట భూములకు సైతం గత ప్రభుత్వం తప్పిదాలు చేసిందని విమర్శలు వస్తున్నాయి.



గతంలో సేద్యం చేయని భూ యజమానుల నుండి రైతు బంధు రికవరి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తుంది. సేద్యం చేసే భూముల్లో 5 లేదా 10 ఎకరాల కటాఫ్ తీసుకొని పంట సహాయం అందించాలనే యోచనతో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంది.

**-ఐదు ఎకరాలా... పది ఎకరాలా...?**

ప్రతి సంవత్సరం జూన్ మాసంలోనే ప్రతి రైతుకు రైతు బంధు అకౌంట్‌లో పడేవని గత వర్షాకాలం యాసంగిలో సైతం కొంత మందికి రైతుబంధు రాని రైతుల్లో ఆందోళన నెలకొంది. గ్రామాలలో అనేక మందికి ఎకరం నుండి ఐదు ఎకరాల్లో మాత్రమే ఇటీవల రైతుబంధు పడిందని పది ఎకరాల్లోపు రైతులకు రైతుబంధు పడలేదని గ్రామీణ రైతాంగంలో చర్చ జరుగుతోంది. కాగా నూతన కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు పాటించాలని ప్రణాళిక బద్ధంగా రైతుబంధును అందించాలనే ఆలోచనతో ఉన్నప్పటికి గ్రామీణ రైతాంగంలో ఆందోళన నెలకొంది. రైతుబంధు పేర పంట సహాయం ఐదు ఎకరాలకు అందిస్తారా..? పది ఎకరాలకు అందిస్తారా..? అనే చర్చ ప్రస్తుతం అన్నదాతల్లో నెలకొంది. మరి అన్నదాతను ఆదుకుంటామని పదే పదే చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏ భరోసానిస్తుందో ప్రస్తుతం జరుగుతున్న రైతు సదస్సుల ద్వారా రైతులకు న్యాయం జరిగేనా వేచి చూడాలి.

# అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రణ

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

సైబర్ నేరాల పట్ల ప్రజలల్లో అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రణ సాధ్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సైబర్ మోసగాళ్ల బారి నుండి ప్రజలు మోసపోకుండా అవగాహన కల్పించే పోస్టర్లను బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఎస్పీ ఆవిష్కరించారు. సైబర్ నేరస్థులపై నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. అనాధికార లింకులకు స్పందించరాదన్నారు. ఆధార్ వివరాలు, బ్యాంకు విరాలు వ్యక్తిగత వివరాలు ఎవరికి వెల్లడించరాదని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత వివరాలు అపరిచితులతో పంచుకోరాదని, సైబర్ క్రైమ్ బారిన పడితే, సత్వరంగా పిర్యాదు చేస్తే డబ్బు రికవరీ అయ్యే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాలు జరిగిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో గానీ, 1930 టోల్‌ఫ్రీకు కానీ, ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ గానీ ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రధానంగా ప్రజలు సైబర్ నేరాలకు గురవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి తీరుతెన్నులపై ప్రజలతో పాటు విద్యార్థులు, యువతకు తెలియజేప్పే విధంగా పోలీసు అధికారులు, సిబ్బంది ముమ్మురంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పి సుభాష్ బాబు, భూపాలపల్లి,కాటారం డిఎస్పిలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, సైబర్ క్రైమ్ సిబ్బంది, స్వామి గౌడ్, అనిల్ పాల్గొన్నారు.



# విద్యాబోధనలో వినూత్న పద్ధతులు పాటించాలి

మొదటి పేజీ తరువాయి



ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు విద్యాబోధనలో వినూత్న పద్ధతులను పాటిస్తే పిల్లలు ఆస్తికితో వింటారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. బుధవారం లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామంలోని అంగన్‌వాడీ పాఠశాల, ప్రైమరీ పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలను కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి విద్యార్థుల హాజరుపట్టికను, పిల్లల మేధాశక్తిని పరిశీలించారు. పిల్లల ఎత్తు, బరువును ఎప్పటికప్పుడు (ఎన్‌హెచ్‌టీఎస్) న్యూట్రిషన్, హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్ యాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ అంగన్‌వాడీ టీచర్లను ఆదేశించారు. వంటగదిని సందర్శించి చిన్నారులకు పౌష్టికాహారం కొరకు అందిస్తున్న ఆహార వస్తువులను స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా రికార్డులను కూడా తనిఖీ చేశారు. అనంతరం ప్రైమరీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో తెలుగు పద్యాలను చదివించారు. గణితానికి సంబంధించిన కొన్ని లెక్కలను వారిచే బోర్డుమీద వ్రాయించి మేధాశక్తిని పరిశీలించారు. విద్యాబోధనలో వినూత్న పద్ధతులను పాటిస్తే పిల్లలు ఆసక్తితో వింటారన్నారు. అలాగే పిల్లలందరూ ప్రతిరోజు పాఠశాలకు వచ్చేలా టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నవాబుపేట హైస్కూల్‌లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు, సీడీపీవో రమాదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై నిర్లక్ష్యం

# వహిస్తే చర్యలు తప్పవు

## - అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*చిల్పూర్(స్టేషన్‌ఘన్‌పూర్), జులై 10 ప్రభాతవార్త :*

పారిశుధ్యం మెరుగుపై దృష్టిపెట్టకుండా నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ హెచ్చరించారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈసందర్భంగా పాఠశాలలోని మరుగుదొడ్లు, పారిశుధ్యాన్ని పరిశీలిస్తూ మైనర్ రిపేర్‌లకు ప్రతిపాదనలను పంపించాలని రోడ్లు, భవనాల శాఖ డీఈని ఆదేశించారు. అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాఠశాలలో పారిశుధ్యం మెరుగుపరిచి తక్షణం ఫోటోలను పంపించాలన్నారు. అలాగే మండలంలోని సముద్రాల గ్రామాన్ని సందర్శించి నర్సరీని పరిశీలించి నర్సరీ నిర్వహణలో నిర్లక్ష్యం తగదని కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అదనపు కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, ఆర్ అండ్ బి డీఈ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేషన్ ఛైర్మన్‌గా జంగా బాధ్యతల స్వీకరణ

**హాజరైన మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్, జిల్లా ఎమ్మెల్యేలు**

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 10, ప్రభాత వార్త :*



రాష్ట్ర ఆయిల్ సీడ్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా జంగా రాఘవ రెడ్డి బుధవారం హైదరాబాద్ బషీర్ బాగ్ పరిశ్రమల భవనాల్లో అట్టహాసంగా అభిమానుల మధ్య బాధ్యతలు స్వీకరించారు. మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కుర్చీలో కూర్చోబెట్టి అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో పరిశ్రమ భవన్ కోలాహలంగా మారింది ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ ఛైర్మన్‌గా జిల్లాలోని రైతు లందరికీ న్యాయం చేశానని, అదేవిధంగా బ్యాంకు అభివృద్ధికి కూడా కృషి చేశానన్నారు. కార్పోరేషన్ పదవిని కూడా అందరికీ ఉపయోగపడేలా చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఇచ్చినటువంటి అవకాశాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకొని ప్రజలందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తమ శాఖ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేషనల్ హైవే నిర్మాణంకై భూసేకరణ చేపట్టాలి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

*మహబూబాబాద్,జులై10,ప్రభాతవార్త*



నేషనల్ హైవే 163 నిర్మాణం కోసం భూసేకరణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల కలెక్టర్‌లకు సూచించారు. బుధవారం ముఖ్యమంత్రి హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా భూమి కోల్పోతున్న వారితో మాట్లాడి ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారాన్ని అందించాలని సూచించారు. ఏవైనా సమస్యలుంటే వారితో మాట్లాడి పరిష్కరించి రోడ్ల నిర్మాణంకు ముందుకు వెళ్లాలన్నారు. అటవీశాఖ సంబంధిత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అధికారులతో మాట్లాడి సమన్వయంతో పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ బదులిస్తూ జిల్లాలో నేషనల్ హైవే 163జి గ్రీన్ ఫీల్డ్ హైవే, ఎన్‌హెచ్ 365ఎ, 930పి సంబంధించి ఎలాంటి సమస్యలు రాకుండా సంబంధిత అధికారులు స్థలం అందించే రైతులతో మాట్లాడి హైవే నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా ఫారెస్ట్ అధికారి బి.విశాల్, ఆర్డీవో అలివేలు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

